# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

శనివారం 25, నవంబర్ 2023 | 16 పేజీలు




2 లో..

సింగరేణి కార్మికులకు అలవెన్సులపై ఆదాయం పన్ను మినహాయింపు చేస్తాం

కాంగ్రెస్ హయాంలోనే సింగరేణి నష్టాల పాలైంది.. వారసత్వ ఉద్యోగాలు ఆగిపోయాయి

రామగుండంలో నూతన పరిశ్రమలు ఏర్పాటు చేస్తాం

బయ్యారం ఉక్కు గనులు సింగరేణి సంస్థకు అప్పగిస్తాం

బిఆర్ఎస్ పార్టీతో సింగరేణి సంస్థను మనుగడ ఉంటుంది

కోరుకంటి చందర్‌ను మరోసారి గెలిపించండి

గోదావరిఖని సభలో ముఖ్యమంత్రి కేసిఆర్

# తెలంగాణ కొంగు బంగారం బొగ్గు గనులు

**గోదావరిఖని, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రానికి సిరిలొలికించే సింగరేణి బొగ్గు గనులు కొంగు బంగారంలా ఉన్నాయని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ అన్నారు. శుక్రవారం నాడు గోదావరిఖనిలోని జవహార్ లాల్ నెహ్రు స్టేడియం గ్రౌండ్‌లో జరిగిన ప్రజా ఆశీర్వాద యాత్రలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సింగరేణి కాలరీస్ సంస్థ వేలాది మంది కార్మికులతో విజయవంతంగా కొనసాగుతుందని ఆయన అన్నారు. సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం ఏనాడు వెనుకడుగు వేయలేదన్నారు. సింగరేణి కార్మికులకు ఈ మధ్యనే లాభాల వాటా, పిఎల్ఆర్ బోనస్ ఒక వెయ్యి కోట్ల రూపాయలు పంపిణీ చేసినట్లు సిఎం కేసిఆర్ తెలిపారు.

## పేదరికం తగ్గితే తెలంగాణ అప్పుల కుప్పగా ఎలా మారింది



2లో...

వరి కనీస మద్దతు ధర రూ.3100 చేస్తాం

ఐటీ టవర్‌లో తొండలు గుడ్లు పెడుతున్నాయి

బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులది భూకబ్జాల చరిత్ర

కరీంనగర్ బీజేపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్

**కరీంనగర్ ప్రభాతవార్త:** పేదరికం తగ్గితే, తెలంగాణ రాష్ట్రం అప్పుల కుప్పగా ఎందుకు మారిందో బీఆర్ఎస్ పార్టీ నాయకులు చెప్పాలని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ బీజేపీ అభ్యర్థి, ఎంపీ బండి సంజయ్ కుమార్ సవాల్ చేశారు. కరీంనగర్ జిల్లా కొత్తపల్లి మండల కేంద్రంలో బండి సంజయ్ ఎన్నికల ప్రచారం నిర్వహించి, రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శల వర్షం కురిపించారు. కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో రైతులకు యూరియా రెండు పంటలకు కలిపి ఏటా రూ.12వేల సబ్సిడీతో పాటు డీఏపీ, ఇతర ఎరువుల సబ్సిడీతో ఎకరానికి రూ.18వేల చెల్లిస్తుందన్నారు. కిసాన్ సమ్మాన్ నిధి పేరుతో ఎకరాకు రూ.6వేలు బ్యాంకులో జమ చేస్తోందని తెలిపారు. మొత్తంగా రైతులకు మోడీ ప్రభుత్వం రూ.24వేలు సాయం చేస్తుంటే, రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ప్రభుత్వం అన్ని సబ్సిడీలు కట్ చేసి, రైతు బంధు పేరుతో రూ.10వేలు మాత్రమే సాయం చేస్తోందన్నారు.

### రిజర్వ్‌లో ఉన్న కంట్రోల్ యూనిట్ల సప్లిమెంటరీ

# ర్యాండమైజేషన్ పూర్తి

**జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్**



2లో...

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికల నిర్వహణలో భాగంగా రిజర్వ్‌లో ఉన్న కంట్రోల్ యూనిట్ల సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ ప్రక్రియ కట్టుదిట్టంగా పూర్తి చేశామని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్‌తో కలిసి రిజర్వ్ కంట్రోల్ యూనిట్ల సప్లమెంటరీ ర్యాండమైజేషన్ ప్రక్రియ చేపట్టారు.

## క్రిటికల్ పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి



16లో...

ప్రశాంత వాతవరణంలో ఎన్నికలు జరిగేలా పోలీస్ శాఖ పటిష్టమైన చర్యలు

జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్

# తెలంగాణ కొంగు బంగారం బొగ్గు గనులు

మొదటి పేజీ తురువాయి..






కాంగ్రెస్ పార్టీ హయాంలో సింగరేణి బొగ్గు గనులు నష్టాల ఊబిలో కూరుకుపోయిన విషయాన్ని సిఎం గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగిన ఈ పదేళ్ల కాలంలో సింగరేణి కార్మికులకు తిరిగి రావనుకున్న వారసత్వ ఉద్యోగాలు మరో రూపంలో సాధించామని ఆయన తెలిపారు. వారసత్వఉద్యోగాల పునరుద్ధర చేసి దాదాపుగా 15వేల మంది యువకులకు కొత్త ఉద్యోగావకాశాలు బిఆర్ఎస్ పార్టీ, టిబిజికెఎస్ సంఘం సాధించిందని సిఎం వివరించారు. సింగరేణి కార్మికులు ఇతర అలవెన్సులపై వస్తున్న ఆదాయం పన్ను మినహాయింపు చేయిస్తామని ఆయన తెలిపారు. ఈ మేరకు సిఎం మందమర్రి సభలో జరిగిన సభలో కూడా ఈ విషయం ప్రకటించారు. సింగరేణి కార్మికుల పక్షాన తాను ఉన్నానని తెలిపారు. అంతకు ముందు రాష్ట్రంలో రైతులకు ప్రభుత్వం ద్వారా అందుతున్న సంక్షేమ పథకాలు వివరించారు. రామగుండం ఎమ్మెల్యేగా బిఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్‌ను మరోసారి గెలిపించాలని ఈ సందర్భంగా రామగుండం ప్రజలను ఆయన కోరారు. చాలా సాదాసీదాగా జరిగిన ఈ బహిరంగ సభకు రామగుండం ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్ స్వాగతోపన్యాసం చేయగా, కార్యక్రమంలో పెద్దపల్లి ఎంపీ వెంకటేష్ నేత కాని, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్ రావు, మాజీ స్పీకర్ మధుసూదన చారి, టిబిజికెఎస్ ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య, రామగుండం మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, మూల విజయారెడ్డి, కౌశిక హరి, నడిపల్లి మురళీధర్ రావు, తానిపర్తి గోపాల్ రావు, బిఆర్ఎస్ మున్సిపల్ కార్పొరేటర్లు పాల్గొన్నారు.

# పేదరికం తగ్గితే తెలంగాణ అప్పుల కుప్పగా ఎలా మారింది

మొదటి పేజీ తురువాయి..



మరి ఎవరు గొప్ప? అని తెలంగాణ రాష్ట్ర రైతాంగం ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని ఆయన కోరారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే వరికి కనీస మద్దతు ధర క్వింటాలుకు రూ.3100లు చెల్లిస్తామని ప్రకటించారు. మహిళలకు కట్టెల పొయ్యి బాధలు తప్పించేందుకు ఉచితంగా ఉజ్వల సిలిండర్లు ఇచ్చామని, బీజేపీ అధికారంలోకి వస్తే ఏటా ఉచితంగా 4 సిలిండర్లు అందజేస్తామని హామీ ఇచ్చారు. కరీంనగర్ నియోజకవర్గంలో అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న వివిధ పార్టీల అభ్యర్థులు ఏం చేశారో, ఏం చేస్తారో చెప్పి, ప్రజలకు వివరించి ఓట్లడగాలన్నారు. మంత్రి గంగుల కమలాకర్ అధికారంలోకి ఉండి ఏమి చేయలేక, నన్ను తిట్టడం, నాపై అవినీతి ఆరోపణలు చేయడమే పనిగా పట్టుకున్నారని ఆరోపించారు. నేను ఎంపిగా ఉండి కేంద్రం నుండి కరీంనగర్ అభివృద్ధికి నిధులు తెస్తే కొబ్బరికాయలు కొట్టి తానే తెచ్చినట్లు గంగుల తన ఫోటోలు పెట్టుకుని ఫోజులు ఇచ్చారని విమర్శించారు. బీఆర్ఎస్ అభ్యర్థి గంగుల కమలాకర్ కరీంనగర్‌లో ఐటీ టవర్‌ను ప్రారంభించి పెద్దగా ప్రచారం చేసుకున్నాడని, తీరా చూస్తే ఒక్కరికి ఉద్యోగం రాలేదన్నారు. ఒక్క కొత్త ఐటీ కంపెనీ కరీంనగర్‌కు రాలేదను, అక్కడికి పోయి చూస్తే ఐటీ టవర్‌లో తొండలు గుడ్లు పెడుతున్నాయని ఎద్దేవా చేశారు. యాదవులకు గొర్లు ఇస్తామని ఒక్కొక్కరి దగ్గర రూ.46వేలు డిపాజిట్ చేయించుకుని గొర్లు ఇవ్వకుండా మోసం చేసిన చరిత్ర బీఆర్ఎస్ నేతలదని ఆయన ఆరోపించారు. చేనేత బంధు ఇచ్చి ఆదుకుంటామని హామీ ఇచ్చిన మోసం చేసిన దుర్మార్గుడు గంగుల అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొత్తపల్లి మున్సిపాలిటీలో బీఆర్ఎస్ నేతలు భూకబ్జాలకు పాల్పడుతున్నారని తెలిపారు. బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థుల చరిత్రను ఒక్కసారి బేరీజు వేయండన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులది భూకబ్జాల చరిత్ర అని, వాళ్లపై ఉన్న కేసులన్నీ కబ్జాలు, ఫోర్జరీలు, అక్రమ సంపాదన, ఐటీ కేసులే అని ఆరోపించారు. ఎన్నికలైపోగానే వాళ్ళిద్దరూ ఒక్కటై రాజీ చేసుకుంటారని చెప్పారు. నేను ప్రజల కోసం పోరాడితే నాపై 74 కేసులు పెట్టారని తెలిపారు. నేను ప్రజల తరపున ప్రశ్నిస్తుంటే నాపై అవినీతి ఆరోపణలు చేస్తున్నారని, అధికారంలో లేకుండా అవినీతి ఎట్లా సాధ్యమో ప్రజలు ఆలోచించాలన్నారు.

# కేసీఆర్‌కు ఓటమి భయం మొదలైంది

**- మానకొండూర్ బిడ్డ, ఆరెపల్లి ని గెలిపించి అసెంబ్లీకి పంపండి**

**- బిఆర్ఎస్, కాంగ్రెస్ హామీలను నమ్మొద్దు**

**- బీజేపీతోనే అభివృద్ధి సాధ్యం-బీజేపీ ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్**

**మానకొండూర్, ప్రభాతవార్త :** మానకొండూర్ హుజురాబాద్‌లో జరిగిన ఉప ఎన్నికల్లో నుండి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఓటమి భయం మొదలైందని, జరుగనున్న ఎన్నికల్లో కేసీఆర్‌కు ఓటమి తప్పదని బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు, ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్ అన్నారు. శుక్రవారం మానకొండూర్ బీజేపీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మానకొండూర్ మండల కూంద్రంలో స్ట్రీట్ కార్నర్ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఈటల రాజేందర్ పాల్గొన్నారు. మానకొండూర్ గ్రామానికి విచ్చేసిన ఆరేపల్లి మోహన్, ఈటల రాజేందర్‌కు కార్యకర్తలు గజమాలతో ఘనంగా సన్మానం చేశారు. ముందుగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం నుండి తూర్పు దర్వాజా వరకు భారీ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ మానకొండూర్ గ్రామ బిడ్డ మీ ఆరేపల్లి మోహన్‌ను ప్రజలు ఆదరించి భారీ మెజార్టీతో గెలిపించి అసెంబ్లీకి పంపించాలని కోరారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. జరుగనున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని ప్రజలు భూస్థాపితం చేయాలన్నారు. అనంతరం బీజేపీ పార్టీ అభ్యర్థి ఆరేపల్లి మోహన్ మాట్లాడుతూ మానకొండూర్ ప్రజలు ఒక్కసారి ఆదరించి గెలిపించాలని కోరారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల హామీలను ప్రజలు నమ్మవద్దని అన్నారు. బీజేపీతోనే రాష్ట్రం అభివృద్ధి సాధ్యమన్నారు. ఎస్సీ వర్గీకరణకు కేంద్రం సానుకూలంగా స్పందించిందని మాదిగ బిడ్డలు బీజేపీకి మద్దతు తెలుపాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ జగన్‌రెడ్డి, గుర్రాల వెంకట్‌రెడ్డి, మండల అధ్యక్షుడు రాపాక ప్రవీణ్, జగదీశ్వరచారి, బీజేపీ రాష్ట్ర నాయకురాలు గాజుల స్వప్న, మండల మహిళ అధ్యక్షురాలు సుమలత, వరలక్ష్మి, ప్రదీప్‌యాదవ్, అప్పని తిరుపతి, లక్ష్మణాచారి, రమేష్‌పటేల్, శ్రీనివాస్, క్రాంతి, బీజేపీ కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



## రిజర్వ్‌లో ఉన్న కంట్రోల్ యూనిట్ల సప్లిమెంటరీ

# ర్యాండమైజేషన్ పూర్తి

మొదటి పేజీ తురువాయి..

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కమీషన్ నిర్దేశించి మార్గదర్శకాల ప్రకారం పారదర్శకంగా రిజర్వ్ కంట్రోల్ యూనిట్ల ర్యాండమైజేషన్ ప్రక్రియ, రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఆన్‌లైన్ విధానం ద్వాం చేపట్టినట్లు తెలిపారు. కంట్రోల్ యూనిట్ సప్లమెంటరీ ర్యాండమైజేషన్ సంబంధించి హార్డ్ కాపీలు, సాఫ్ట్ కాపీలు రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రకాష్, డిటి షఫీ, రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులున్నారు.

# రియల్ ఎస్టేట్ వ్యాపారులకు మావోయిస్టుల వార్నింగ్

**- ఆక్రమిత భూములు వదులకోవాలి లేని పక్షంలో పేద ప్రజల చేతుల్లో శిక్ష తప్పదు.. మావోయిస్టు కార్యదర్శి వెంకటేష్**



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** ఎన్నికల జరుగుతున్న వేళ అధికార పార్టీ నేతల్లో మావోయిస్టుల లేఖ కరీంనగర్ పాత జిల్లా పరిధిలో ఒక్కసారిగా కలకలం రేపాయి.. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని హుస్నాబాద్, హుజురాబాద్, జమ్మికుంట, కమలాపూర్ ప్రాంతాలలో అధికార పార్టీ నేతలు మావోయిస్టులో ఒకప్పుడు పనిచేసిన మాజీలతో మిలాకత్ అయి, భూస్వాములు ఆనాడు వదిలివెళ్లిన భూములను పేద ప్రజలు సాగుచేసుకుని జీవిస్తుంటే.. భయభ్రాంతులకు గురిచేసి తక్కువ ధరలకు లాక్కొని, రియల్ ఎస్టేట్ వ్యాపారంలో ఫ్లాట్‌లుగా చేసి కోట్ల రూపాయలు గడిస్తున్నారని, ఎవరి భూములు వారికి అప్పగించాలని, మావోయిస్టు పార్టీ జయశంకర్ భూపాలపల్లి, మహబూబాబాద్, వరంగల్, పెద్దపల్లి (జఎండబ్ల్యూసి) డివిజన్ కమిటీ కార్యదర్శి కంకణాల రాజిరెడ్డి అలియాస్ వెంకటేష్ శు క్రవారం విలేకరుల విడుదల చేసిన ఒక లేఖలో హెచ్చరికలు జారీ చేసారు. కరీంనగర్ జిల్లాలో గతంలో భూస్వాముల నుండి పేద వర్గాల ప్రజలు పోరాటాల ద్వారా స్వాధీనం చేసుకోగా, పెత్తందారులు పట్టణాలకు వలసపోయారని, వారి అక్కడే స్థిరపడి, ఇక్కడి భూములను వదులుకున్నారని వెంకటేష్ తన లేఖలో పేర్కొన్నారు. అదే భూస్వాములు ఆ భూములు తమకు దక్కవని భావించి పేద, మద్యతరగతి ప్రజలకు తక్కువ ధరలకు ఆనాడే అమ్ముకున్నారు. ఇటీవల భూముల ధరలు పెరగడంతో భూస్వాములు మళ్లి ఆ భూములపై జోక్యం చేసుకుని, పోలీసుల ద్వారా ప్రజలను బెదిరింపులకు గురిచేసి ఆ భూములను స్వాధీనం చేసుకున్నారని వెంకటేష్ విడుదల చేసిన లేఖలో ఆరోపించారు. ఈ భూములను కొంత మంది మాజీలు మద్యవర్తులుగా మారి, రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అమ్మిస్తున్నారని, రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఆ భూములను వెంచర్‌లుగా మార్చి కోట్లాది రూపాయలు గడిస్తున్నారని వెంకటేష్ పేర్కొన్నారు. హుస్నాబాద్ పట్టణంలో బొప్పిరాజు లక్ష్మీకాంతరావుకు చెందిన భూమిని రియల్ ఎస్టేట్ వ్యాపారి, బిఆర్ఎస్ పార్టీ నాయకుడు సిద్దిపేట జెడ్పి వైస్ చైర్మన్ రాయిరెడ్డి రాజిరెడ్డి, కాంతాల రాజేందర్‌రెడ్డి, ఏనుగు సురేందర్‌రెడ్డి, సుగుణాకర్‌రెడ్డి, సంపత్ యాదవ్‌లు ఎమ్మెల్యే అనుచరులుగా ఉంటూ భూములు కొనుగోలు చేసి, ఫ్లాట్లు చేసి అమ్ముతున్నారని, హుస్నాబాద్‌కు చెందిన మార్యాల రాజేశేఖర్‌రెడ్డి, మార్యాల తిరుమల్ రెడ్డి, కొండూరి చంద్రశేఖర్, ఐలేని రాజిరెడ్డి(మహ్మదాపూర్)లతో పాటు మరికొంత మంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు పేదల భూములు లాక్కొని రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని మావోయిస్టు నేత వెంకటేష్ తన లేఖలో పేర్కొన్నారు. కమలాపూర్ మండలానికి చెందిన గూడురు మాదాడి చెన్నకేశవరెడ్డి, మాదిడి రాంచం ద్రారెడ్డిలకు చెందని వందల ఎకరాల భూమి, ఏవి శరత్‌కుమార్, ఏవి రంగారావులకు చెందిన 160 ఎకరాల భూమిని, మాజీలు మద్యవర్తులుగా ఉంటూ క్రయవిక్రయాలకు పాల్పడుతున్నారని, వెంకటేష్ తన లేఖలో ఆరోపించారు. జమ్మికుంట పట్టణంలోని 629 సర్వే నెంబర్‌లో గల ప్రభుత్వ భూమిని కమీషన్లు ఇస్తూ కొంత మంది కబ్జా చేస్తున్నారని, అలాగే జమ్మికుంట పట్టణంలో టిడిపి ప్రభుత్వ హాయంలో నిరుపేదలు ఇండ్ల స్థలాల కోసం పోరాడి గుడిసెలు వేసుకోగా, కొంత మందికి 80గజాల చొప్పున అప్పుడు భూమి కేటాయించారని మావోయిస్టు నేత వెంకటేష్ తన లేఖలో వివరించారు. ఇప్పుడు స్థానిక ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అనుచరులు జీవో నెంబర్ 59పిని ఉపయోగించుకుని, 10-15 గుంటల చొప్పున స్థలాన్ని కబ్జా చేస్తున్నారని లేఖలో ఆరోపించారు. బిఆర్ఎస్ పార్టీకి చెందిన మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావు ఇదే జివోను ఆధారం చేసుకుని, ప్రభుత్వ భూములను కబ్జా చేస్తున్నారని తన లేఖలో ఆరోపించారు. రాజేశ్వర్‌రావు అనుచరులు గుంటి సామ్రాజ్యం, కౌన్సిలర్ గాజుల భాస్కర్, గర్రెపెల్లి అరుణ్, దేశిని కోటి, బోళ్ల స్వామి, బోళ్ల సదానందం, పాతకాల రమేష్, దొడ్డె సదానందంతో పాటు ఇల్లందకుంట బిఆర్ఎస్ పార్టీ ఎంపిపి సరిగొమ్ముల పావని వెంకటేష్‌లకు ప్రభుత్వ భూములను రెగ్యూలర్ చేయకుండా నిరుపేదలకు కేటాయించాలని మావోయిస్టు నేత వెంకటేష్ తన లేఖలో డిమాండ్ చేసారు. ఈ ప్రాంతంలో గన్ కల్చర్ బాగా పరిగిపోయిందని, కొంత మంది బాధితులకు తుపాకులు కూడా చూపెడుతూ భూములు కూడా స్వాధీనం చేసుకుంటున్నారని వెంకటేష్ ఆరోపించారు. భూదందాలకు తెరలేపిన వారంత తమ వైఖరి మార్చుకోవాలని, ప్రజల భూములను ప్రజలకు అప్పగించాలని లేని పక్షంలో ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని మావోయిస్టు నేత వెంకటేష్ తన లేఖలో హెచ్చరించారు.

# కాంగ్రెస్ పాలనలో అభివృద్ధితో పాటు ఆరు గ్యారెంటీలు అమలు

**-కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు**

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



కాంగ్రెస్ పాలనలో కోరుట్ల నియోజకవర్గంను అభివృద్ధి ముందుంచుతూ కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని చేతి గుర్తుకు ఓటు వేసి నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి జువ్వాడి నర్సింగరావును భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు తెలిపారు. శుక్రవారం పట్టణంలోని ఆరపేట వార్డులో మున్నూరు కాపు సంఘ సభ్యులతో నిర్వహించిన సమావేశంలో జువ్వాడి మాట్లాడుతూ రాబోయే శాసన సభ ఎన్నికల్లో కోరుట్ల కాంగ్రెస్ అభ్యర్థి జువ్వాడి నర్సింగ రావు చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీని గెలిపించిన పక్షంలో రాబోయే రోజుల్లో కాంగ్రెస్ తన మెనిఫెస్టోలో ప్రకటించి నటు వంటి ఆరు గ్యారెంటీ హామీలను ఖచ్చితంగా అమలు చేస్తామని తెలియ జేశారు. నియోజకవర్గ ప్రస్తుత ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు నియోజకవర్గ అభివృద్ధికి చేసింది ఏమి లేదని అభివృద్ధి అంతా శూన్యమని ఆయన కొడుకు బిఆర్ఎస్ నియోజ కవర్గ ప్రజల సమస్యలపై ఎలాంటి అవగాహన లేద న్నారు. అంతా కుటుంబ లబ్ది కొసమే ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు తన కొడుకును ఎమ్మెల్యేగా బరిలో దింపారాని కుటుంబ ఆస్తుల పెంపకానికే తప్ప నియోజకవర్గ అభివృద్ధి గురించి మాత్రం కాదని ఎద్దెవా చేశారు. ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ నాయకులు పూదరి నర్సాగౌడ్, జెట్టి లింగం, అంజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**మజీద్‌లలో కాంగ్రెస్ ప్రచారం...**

నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి జువ్వాడి నర్సింగరావు చేతిగుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ పట్టణంలోని పాత బస్టాండ్, చావిడి వద్ద గల మజీదులలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లిఖార్జున కార్గే ప్రకటించినటు వంటి ఆరు గ్యారెంటీలను అమలు చేసి ఎన్నడు లేని విధంగా కోరుట్ల నియోజకవర్గంను అభివృద్ధి పథంలో ఉంచనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జెట్టి లింగం, అంజిరెడ్డి, పూదరి నర్సాగౌడ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## మృతుడు తల్లికి ఆర్థిక సహాయం అందించిన వాట్సాప్ గ్రూప్ సభ్యులు

ఎలిగేడు,ప్రభాతవార్త :



ఎలిగేడు మండలం ధూళికట్ట గ్రామానికి చెందిన దేవరాజు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో నిరుపేద కుటుంబం కావడంతో రాజులతో వృద్ధురాలైన తల్లి అనాధగా మారడంతో ధూళికట్ట వాట్సాప్ గ్రూప్ సభ్యులు గ్రూప్ అడ్మిన్ బత్తిని శ్రీనివాస్‌గౌడ్ నిరుపేద కుటుంబాన్ని ఆదుకోవాలని కోరగా అందరూ స్పందించి 14200 వృద్ధురాలు అయిన తల్లికి అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీసర్పంచ్ దేవ శ్రీనివాస్,సిహెచ్ శ్రీనివాస్,భూసార ఎల్లయ్య,దేవరాజ్,ఎర్ర మల్లేశం,వీరగోని పరిసరాములు,దేవ అనిల్,మోహన్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# నా బిడ్డను ఆశీర్వదించండి

**-ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు**

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :



నా కుమారుడైన డా.కల్వకుంట్ల సంజయ్‌ని ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు కోరారు. శుక్రవారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని ఎస్సి కమ్యూనిటి హాల్‌లో నిర్వహించి ఎస్సి ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ తన బిడ్డ ప్రజలకు సేవ చేయడానికి రాజకీయాల్లోకి వచ్చాడాని తెలిపారు. వైద్య వృత్తిలో ఉంటూ కూడా ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో మీ ముందుకు వస్తున్నాడాని వచ్చిన బిడ్డను ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపిస్తారాని ఆశిస్తున్నట్లు తెలిపారు. అంతకుముందు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో మాల సంఘం సభ్యులు బిఆర్ఎస్‌లో చేరగా ఎమ్మెల్యే కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నేమూరి లత సత్యనారాయణ, ఎంపిటిసి తిమ్మని రాములు, కో ఆప్షన్ సభ్యులు ఏలేటి చిన్నారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు రెబ్బటి రాజేందర్, నాయకులు కంఠం రమేష్, జెడి సుమన్, కనుక జగన్, రమేష్, బొమ్మెన గణేష్, అంబేద్కర్ యువజన, ఆయా కుల సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీలో కొనసాగుతున్న చేరికలు

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

మెట్‌పల్లి పట్టణం లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఇబ్ర హీంపట్నం మండ లంలోని ఎర్దండి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు కూన రాకేష్, కొత్తూర్ గ్రామా నికి చెందిన చలిగంటి నర్సయ్యలు వారి అనుచరులతో కలిసి ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో శుక్రవారం చేరారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ మేరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులైన భారీ సంఖ్యలో బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారాని దీని కారణంగా పార్టీలో మరింత జోష్ పెరిగిందన్నారు. ఇట్టి చేరికలను చూస్తూ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమనిపిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నియోజకవర్గంను అభివృద్ధి పథంలో నడిపించేది కాంగ్రెస్

**-కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి జువ్వాడి సతీమణి రజిని**

మల్లాపూర్ - ప్రభాతవార్త :




కోరుట్ల నియోజకవర్గంను అభివృద్ధి పథంలో నడిపించేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని కోరుట్ల నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలంటే కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి జువ్వాడి నర్సింగరావుకే ఓటు వేసి గెలిపించాలని జువ్వాడి సతీమణి రజిని ఎన్నికల ప్రచారంలో పేర్కొన్నారు. శుక్రవారం మల్లాపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారంను నిర్వహించారు. ఈ మేరకు జువ్వాడి సతీమణి మాట్లాడుతూ ఒక్క సారి జువ్వాడికి అవకాశం ఇచ్చి ఆశీర్వాదించండి...అభివృద్ధిని చూడాలని కోరారు. జువ్వాడి గెలిచాక నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో అభివృద్ధి నిరంతరం కొనసాగుతుందని గతంలో కోరుట్లలో వైద్య కళాశాల అలాగే నంది విగ్రహాలు ఏర్పాటు వంటి పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు వివరించారు. అభివృద్ధి పథంలో కోరుట నియోజకవర్గంను రాష్ట్రంలో నెంబర్ 1 స్థానంలో జువ్వాడి నర్సింగరావు ఉంచుతారాని తెలియజేశారు. ఆమె వెంట కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు వేములవాడ కు యుపి సిఎం యోగి

వేములవాడ, ప్రభాతవార్త.

నేడు వేములవాడకు ఉత్తరప్రదేశ్ సిఎం యోగి ఆదిత్యనాథ్ వస్తున్నారని బిజెపి జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ తెలిపారు. బిజెపి అభ్యర్థి చెన్నమనేని వికాస్ రావు తరుపున ప్రచారం కోసం వస్తున్నారు. వేములవాడలో ఏర్పాటు చేసిన బిజెపి సంకల్ప సభలో పాల్గొని ప్రసంగించ నున్నారు. యోగి రాక సందర్భంగా పోలీసులు కట్టు దిట్టమైన భద్రత చర్యలు చేస్తు న్నారు. హెలిప్యాడ్ నుంచి బహిరంగ సభ స్థలం వరకు 5వేల మందితో భారీ ర్యాలీగా వెళ్లనున్నారు.

Information Regarding Pending Criminal Cases against Candidate: FORMAT C-1

NAME AND ADDRESS OF CANDIDATE : T.JEEVAN REDDY
NAME OF POLITICAL PARTY : INDIAN NATIONA CONGRESS
NAME OF ELECTION : TELANGANA STATE LEGISLATIVE ASSEMBLY
NAME OF CONSTITUENCY : 21-JAGTIAL

I, T.JEEVAN REDDY, a candidate for the above mentioned election, declare for public information the following detials about my Criminal antecedents.

(A) PENDING CRIMINAL CASES : FOUR

| S.NO. | NAME OF COURT | CASE, NO, AND DATED | STATUS OF CASE(S) | SECTION(S) OF ACTS CONCERNED AND BRIEF DESCRIPTION OF OFFENCE(S) |
|---|---|---|---|---|
| 1 | Criminal Courts NAMPALLY HYDERABAD | FIR No.38/2021 Saifabad P.S. | C.C.No. AWAITED | Under Section 143,147,341,290 R/W149 ipc. On the call Given by AICC, Activist of TPCC Organised "LAY SEIZE" of Raj Bhavan, Hyderabad, on 19.01.2021 Against Three FARM Laws, gathered at Assembly Premises, took Rally without permission. |
| 2 | 3-JMFC, PLR Spl.MOBILE Court KARIMNAGAR. | C.C.No.551of 2019 19-01-2014 | SUMMONS | Under Section 188, 171(1) IPC.That on 26-11-2018, T.Jeevan Reddy, along with Gadi Vamshi Kumar (GADDAR), Rachapally villages, whithout taking permission from Returning Officer and Violeted Model Code of Conduct(MLC). |
| 3 | NOT APPLICABLE | FIR No.268 of 2021 P.S. Jagtial Town | Under Investigation | Under Section 188,341 R/W 149 IPC and 51 B Disaster Management Act 2005. That on 11-06-2021 at New Bus Stand Jagtial, T.JEEVAN REDDY and others Congress Party Activists formed Unlawful Assembly against increase Petrol, Diesel, Cost and other Essential COMMODIATES PRICES |
| 4 | NOT APPLICABLE | CRIME No.177/2022,P.S. Jagtial Town | Under Investigation | Under Sectio 143,341, R/W 149 IPC Dated 16-03-2022, Notice U/S 41-A(1) of Cr.P.C. Served. Other Detail NOT KNOWN. |

B DETAILS ABOUT CASES OF CONVICTION FOR CRIMINAL OFFENCES : NIL

S/d T.JEEVAN REDDY,21-JAGTIAL

# 3గంటల కరెంటిచ్చే కాంగ్రెస్ కావాలా..? మోటర్లకు మీటర్లు పెట్టే బీజేపీ కావాలా..?

**- ప్రజలకు సేవ చేసే నాయకున్నే గెలుపించాలి**
**-బీఆర్ఎస్ అభ్యర్థి సంజయ్‌కుమార్**

కోరుట్ల, ప్రభాతవార్త



తాము అధికారంలోకి వస్తే వ్యవసాయానికి మూడు గంటల కరెంట్ ఇస్తామన్నా కాంగ్రెస్ పార్టీ కావాలా, మోటర్లకు మీటర్లు పెట్టి బిల్లులు వసూలు చేస్తామన్నా బీజేపీ కావాలా.. రైతులకు 24గంటల నాణ్యమైన కరెంట్ ఇచ్చే బీఆర్ఎస్ పార్టీ కావాలో ప్రజలు నిర్ణయించుకోవాలని కోరుట్ల నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్‌కుమార్ అన్నారు. పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కరోనా ఉపత్కర సమయంలో ప్రజలకు నేను న్నానని అండగా ఉన్నానని, ప్రజలకు సేవ చేసే నాయకున్నే ఎన్నుకో వాలన్నారు. తన తండ్రి ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో కోరుట్ల నియోజక వర్గంలోని ప్రజలందరికీ ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వారికి సేవలందించామని, కరోనా సమయంలో ఉచితంగా కరోనా కిట్లు, వ్యాక్సినేషన్ అందించి, కరోనా వచ్చిన వారికి ఇంటికి వెళ్లి మరి భరోసా కల్పించామన్నారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ప్రజలను మోసం చేసే హామీలను గుప్పిస్తూ ఎన్నికల్లోకి వస్తే, మత కల్లోలాలను సృష్టిస్తూ నాయకుల పట్ల విలువలు లేకుండా నోటికి వచ్చినట్లు మాట్లాడే ధర్మపురి అరవింద్‌కు ఈ ఎన్నికల్లో సరైన బుద్ది చెప్పాలన్నారు. ఎన్నికల సమయంలో నాయకులు పార్టీలు మారడం సహజమని, పార్టీలు మారే నాయకులకు ఫోన్‌లు చేసిన బెదిరించడం సరికాదన్నారు. తన తండ్రి విద్యాసాగర్‌రావు కోరుట్ల నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశారని, కొన్ని చిన్న పనులు మిగిలిపోయాయని వాటిని సైతం తాను ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే వాటిని పూర్తి చేసుకుందామన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీల అధిష్టానాలకు, నాయకులకు ప్రజలకు సేవ చేసే చిత్తశుద్ది లేదని, అర్థరహిత హామీలతో ప్రజల ముందుకు వస్తూ ప్రజలను మోసం చేసే ప్రయత్నంలో ఉన్నారన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పట్టణ, మండలాధ్యక్షుడు అన్నం అనీల్, దారిశెట్టి రాజేష్‌లతో పాటూ పలువురు నాయకులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త

## కల్వకుంట్ల దీప్తి ఇంటింట ప్రచారం

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



మండలంలోని సంగెం గ్రామ మహిళలతో కల్వకుంట్ల దీప్తి ఇంటింట ప్రచారం నిర్వహించారు. ఈ మేరకు కారు గుర్తుకు ఓటు వేసి కల్వకుంట్ల సంజయ్‌ని జరిగే ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించుకోని కోరుట్ల నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామన్నారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసి దారిశెట్టి లావణ్య,వైస్ ఎంపీపీ చీటి స్వరూప, మండల ఎంపీటీసీ ఫోరం అధ్యక్షురాలు గడికొపుల మాధురి,సర్పంచ్ చెప్యాల నర్సయ్య, జోగినిపల్లి సర్పంచ్ దుంపల నర్సు,ఉపసర్పంచ్ సాగరికశంకర్,గ్రామ శాఖ అధ్యక్షుడు సుధావేణి భూమయ్య,మహిళలు పాల్గొన్నారు.

# మన బిడ్డల బంగారు భవిష్యత్ కోసం కాంగ్రెస్ రావాలి

కోరుట్ల, ప్రభాతవార్త

మన బిడ్డల భవిష్యత్తు కోసం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ అభ్యర్థి జువ్వాడి రత్నాకర్‌రావు అన్నారు. పట్టణంలోని పలు వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌లు జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మొదటి ఏడాదిలోనే 2లక్షల ఉద్యోగాల భర్తీ, ముత్యంపేట్ షుగర్ ఫ్యాక్టరీ పునరుద్దరణ, కాంగ్రెస్ విజయభేరిలో యాత్రలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ, హాథ్ సే హాథ్ జోడో యాత్రలో తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి 6గ్యారెంటీలు ప్రకటించారన్నారు. మహాలక్ష్మీ పథకం, రైతు భరోసా పథకం, గృహజ్యోతి పథకం, ఇందిరమ్మ ఇళ్ల పథకం, యువ వికాసం పథకం, చేయూత పథకాల వంటి ప్రకటించారన్నారు. తెలంగాణ ప్రకటించిన ఆరు గ్యారెంటీల్లో ఒకటైన 5వందలకే సిలేండర్ ప్రకటించిన తర్వాత కేసీఆర్ గత 10ఏళ్లలో అధికారంలో ఉండి ఇవ్వని కేసీఆర్ 4వందలకే సిలేండర్‌ని ఇప్పుడు ఏ విధంగా ప్రకటిస్తా రన్నారు. బీజేపీ అంటే అధిక ధరలు, పన్నులు, ప్రభుత్వ రంగ సంస్థల అమ్మకం



విపరీతంగా పెరిగిపోతున్న దేశం అప్పులు తప్ప ఏమి చేయలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ చేతు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేగా డా.కల్వకుంట్ల సంజయ్ గెలవాలని పోశమ్మ తల్లికి మొక్కులు

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :



కోరుట్ల నియోజకవర్గ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డా.కల్వకుంట్ల సంజయ్ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలవాలని కోరుకుంటూ పట్టణంలోని మూడవ వార్డులోని పోశమ్మ గుడి వద్ద బిఆర్ఎస్ శ్రేణులు శుక్రవారం అమ్మవారికి మొక్కులు చెల్లించు కున్నారు. అనంతరం వార్డులోని ప్రతి ఇంటింటికి తిరుగుతూ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు మాదిరి గానే తనయుడు, బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డా.కల్వకుంట్ల సంజయ్ నియోజకవర్గంను మరితం అభివృద్ధి చేస్తాదని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ శ్రేణులు బిఆర్ఎస్ శ్రేణులు అరిసె వనజ మురళి, మహిళ నాయకురాలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంజయ్‌ను ఆశీర్వదిద్దాం

**మున్సిపల్ చైర్మెన్ లావణ్య**

కోరుట్ల, ప్రభాతవార్త





ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్‌కుమార్‌ను ఆశీర్వదిద్దామని జగిత్యాల జిల్లా కోరుట్ల మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్యఅనీల్ మహిళా సంఘాల సభ్యులను కోరారు. పట్టణంలోని మహిళా సంఘాల సభ్యులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ మహిళల పక్షపాతని అన్ని సంక్షేమ పథకాలు మహిళలకు అందిస్తున్నారని తెలిపారు. కోరుట్ల నియోజకవర్గంలో ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు చేసిన అభివృద్ధి మరువలేనిదన్నారు. ఎన్నికల సమయంలో వచ్చే నాయకులను నమ్మి మోసపోకూడదని, మతాల మధ్య చిచ్చుపెట్టే వారిని తరిమికొట్టాలన్నారు. రాష్ట్ర ప్రజలు మళ్లీ కేసీఆర్‌ను ముఖ్యమంత్రి చేయాలని కోరుకుంటున్నారని, మనమంతా కారు గుర్తుకు ఓటు చేసి గెలిపించాలన్నారు. ఈ సమావేశంలో కౌన్సిలర్ బలిజ పద్మ, కోఆప్షన్ సభ్యురాలు రేంజర్ల కళ్యాణి, మహిళా సంఘాల ప్రతినిధులు, స భ్యులు తదితరులు పాల్గొ న్నారు.

### మసీదుల వద్ద బీఆర్ఎస్ అభ్యర్థి ప్రచారం

పట్టణంలోని పలు మసీదుల వద్ద బీఆర్ఎస్ అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్‌కుమార్ శుక్రవారం ప్రచారం నిర్వహించారు. మైనార్టీల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలుపించాలని అభ్యర్థించారు.

## విజయశాంతి పర్యటనను విజయవంతం చేయాలి

**-కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు డా. బెజ్జారపు శ్రీనివాస్**

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ ప్రచారంకై కాంగ్రెస్ నాయకురాలు విజయశాంతి కోరుట్ల నియోజకవర్గంలో నిర్వహించనున్న కార్నర్ మీటింగ్ మెట్‌పల్లిలో ప్రారంభమై మల్లాపూర్‌లో కార్నర్ మీటింగ్‌లో పాల్గొనున్న తరుణంలో ఇట్టి పర్యటనను కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు విజయవంతం చేయాలని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు డా. బెజ్జారపు శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ విజయశాంతి పర్యటనతో కాంగ్రెస్‌లో జోష్ పెరగనుందని రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని జువ్వాడి గెలుపుకు సహకరించడానికి వస్తున్న విజయశాంతికి స్వాగతం పలుకుతూ కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. అలాగే పట్టణంలో పలు వార్డులలోప్రచారం నిర్వహిస్తున్న జువ్వాడికి ప్రజలు బ్రహ్మారథం పడుతూ జువ్వాడిని భారీ మెజార్టీతో గెలిపిస్తామని హామీ ఇస్తున్నారాని ఇదే విజయానికి మూలమన్నారు.

# 24వ వార్డులో వికాస్ రావు విస్తృత ప్రచారం

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ పట్టణంలోని 24వ వార్డులో బిజెపి అభ్యర్థి వికాస్ రావు శుక్రవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి అభ్యర్థిగా తనను గెలిపిస్తే వేములవాడ నియోజక వర్గాన్ని గణనీయమైన అభివృద్ధి చేసి చూపిస్తానని తెలిపారు. పట్టణంలోనూ ఉన్నటువంటి అనేక సమస్యలను త్వరితగతిన పూర్తి చేస్తానని అన్నారు. దేశం కోసం, భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఎంతో కష్టపడుతున్నారని పేర్కొన్నారు. మోడీ చేపట్టిన అనేకసంక్షేమ పథకాలు దేశాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాయని అన్నారు. రాబోయేది బిజెపి ప్రభుత్వమేనని, బిసిలకు అండగా ఉన్న బిజెపిపై ప్రతీ ఒక్కరూ ఓటు వేసి గెలిపించాలని అన్నారు. వేములవాడ అభ్యర్థిగా తనను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రతి ఒక్కరిని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, పట్టణ అధ్యక్షులు సంతోష్‌బాబు, వార్డ కౌన్సిలర్ అన్నారం ఉమారాణి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే రాష్ట్రం అభివృద్ధి సాధ్యం

ధర్మపురి,ప్రభాతవార్త :



ప్రత్యేక రాష్ట్రం మిగులు బడ్జెట్‌తో ఉన్న తెలంగాణ రాష్ట్రం బారాసా ప్రభుత్వంలో అప్పుల పాలైందని,రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,ధర్మపురి నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా ధర్మపురి మండల కేంద్రంతో పాటు బుగ్గారం మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ధర్మపురి లోని ఎస్సీ కాలనీలో గడప గడపకు ప్రచారం నిర్వహించగా బుగ్గారం మండలంలోని చిన్నాపూర్, చందయ్యపెల్లి, వెల్గొండ,సిరికొండ, గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్‌కుమార్ మాట్లాడుతూ బారాసా ప్రభుత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అసలైన లబ్దిదారులకు అందడం లేదని అవి పూర్తిగా పక్కదారి పడుతు న్నాయని ఆరోపించారు.రాష్ట్రంలో ఉద్యోగాలు లేక చదువుతున్న యువకులు,దిక్కు తోచని స్థితిలో ఉన్నారని,వారికి నిరుద్యోగ భృతి అందిస్తామని చెప్పిన ప్రభుత్వం ఇంత వరకు అందించలేదని విమర్శించారు.వేల కోట్ల రూపాయలతో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించి నాణ్యత లోపంతో అది కూలిపోయే స్థితి ఏర్పడిందని విమర్శించారు. కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చాక 6 గ్యారంటీ పథకాలు అమలు చేయడం జరుగుతుందని అన్ని వర్గాల పేద ప్రజలకు సంక్షేమం చేకూరుతుందని హామీ ఇచ్చారు.తాను ఇప్పటివరకు 3 సార్లు ఎమ్మెల్యేగా పోటీచేసి ఓడిపోయానని, ప్రజలందరూ ఒక్కసారి ఆశీర్వదించి తనకు ఓటేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ ప్రజాప్రతినిధులు,నాయకులు,స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్తీకమాసం క్షీరాబ్ధి ద్వాదశి వేడుకలు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణంలో వివిధ ఆలయాల్లో క్షీరాబ్ధి ద్వాదశి వేడుకలు ఏకాదశి వేడుకలు ఏకాదశి తర్వాత వచ్చే కార్తీక శుద్ధ ద్వాదశిని క్షీరాబ్ధి (చిలుక) ద్వాదశి అని అంటారు.ఏకాదశి నాడు విష్ణుమూర్తి క్షీర సాగరం నుంచి బయలుదేరి వచ్చి తనకెంతో ప్రియురాలైన తులసి ఉండే బృందావనంలో ద్వాదశి నాడు ప్రవేశిస్తాడు.ఆ కారణం చేతనే శుక్రవారం తులసి దగ్గర విశేష పూజలు జరుపుతుండటం ఆచారంగా వస్తోంది.ఈ ద్వాదశినే క్షీరాబ్ధి ద్వాదశి 'మధన ద్వాదశి,చిలుక ద్వాదశి' అని కూడా అంటారు.దేవ దానవులు సముద్రాన్ని మధించింది.కార్తీక శుద్ధ ద్వాదశి నాడని,దానికి గుర్తుగానే ఈ ద్వాదశిని జరుపుకోవడం ఆచారమైందని పెద్దలంటారు.ఈ రోజున కడలిలో శయనించిన విష్ణువు కార్తీక శుద్ధ ద్వాదశినాడు,లక్ష్మి,బ్రహ్మలాంటి దేవత లందరితో కలిసి తులసి దగ్గరకు వస్తాడు.ఆ రోజున సూర్యాస్తమం తర్వాత తులసిని,విష్ణువును పూజించిన దానాది కార్యక్రమాలు చేసే వారికి కేశవుని అనుగ్రహం లభిస్తుందని విశ్వాసం,ఇంకా దీపదానం చేసే వారికి అష్టైశ్వర్యాలు చేకూరుతాయని పండితులు అంటు న్నారు.ఇంకా కార్తీక ద్వాదశి రోజున తులసిని పూజించడం ద్వారా ఎన్నో రకాల వ్యాధుల నుండి దూరం కావచ్చు.ఈ రోజున కొన్ని తులసి దళాలను నములుతూ ఉంటే రోగ నిరోధర శక్తి పెరుగుతుంది.అందుచేత కార్తీక శుద్ధ ఏకాదశి,ద్వాదశి రోజుల్లో శివ,విష్ణువులతో పాటు తులసి కోటను కూడా పూజించేవారికి ఈతి బాధలు,తొలగి,సకల సంతోషాలు చేకూరుతాయని విశ్వాసం,ఇంకా ఈ రోజుల్లో శైవ,వైష్ణవ, క్షేత్రాలను దర్శించుకునే వారికి అనుకున్న కార్యాలు సిద్దిస్తాయని చెబుతున్నారు.

# శ్రీచైతన్యలో కొనసాగుతున్న ఫార్మాసీ ఉత్సవాలు

తిమ్మాపూర్,ప్రభాత వార్త:




మండలంలోని శ్రీచైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో జరుగుతున్న 62 వ జాతీయఫార్మాసీ ఉత్సవాల్లో భాగాంగ జరుగుతున్న అవగాహన సదస్సు ను అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ డ్రగ్స్ లైసెన్స్ ఆథార్టీ,డ్రగ్స్ కంట్రోల్ డిపార్ట్‌మెంట్ వరంగల్ జోన్ డా.జి.రాజ్యాలక్ష్మి, కళాశాల చైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డి గార్లు సంయుక్తంగాజ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంబించారు.ఈసందర్భంగా రాజ్యలక్ష్మి గారు మాట్లాడుతూ ప్రతి మండల షాపు నందు తప్పనిసరిగా ఫార్మాసిస్టు ఉండాలని,రోగులకు సరియైన సూచనలు ఇవ్వాలని కష్టపడి చదివి ఉన్నత విఖరాలకు చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు,కళాశాల చైర్మన్ రమేష్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఇలాంటి సదస్సులను తమ ఎదుగుదలకు ఉపయోగించుకోవాలని,తద్వారా సమాజానికి సేవలు చేయాలని ఆకాంక్షించారు.అనంతరం కశాశాల డైరెక్టర్ నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఔష వినియోగం,వాటి దుష్ప్రవాలపై అవగాహన కలిగి ఉండాలని,అనవసరమైన ఔషధ వాడాకాన్ని నియంత్రించాలని కోరారు.కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రామనర్సింహరెడ్డి,అప్పారావు,రవిందర్ రెడ్డి,రాంప్రసాద్, చంద్రమౌళి, ధనుంజయ్ అద్యాపకులు,విద్యార్థులు తదితరులు పాల్గోన్నారు.

# అభివృద్ధిని చూసి ఓటేయ్యండి

## జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల నియోజకవర్గంలో అభివృద్ధిని చూసి ఓటేయాలని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల పట్టణంలోని కౌసర్ మజీద్,జామ్ జామ్ మజీద్,నూర్ మజీద్‌ల వద్ద ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను,బిఆర్‌ఎస్‌పార్టీ మ్యానిఫెస్టోను వివరిస్తూ కారుగుర్తుకు ఓటువేసి గెలిపించాలని ప్రజలను కోరిన ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు క్యాదాసు నవీన్,ముస్కు నారాయణరెడ్డి,బొడ్ల జగదీష్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందజేత

**-బీజేపీ అభ్యర్థి ఆరెపల్లి మోహన్ గెలుపు కోసం మహిళల ప్రచారం**
**-బీజేపీ రాష్ట్ర నాయకురాలు గాజుల స్వప్న**

మానకొండూర్, ప్రభాతవార్త :

మానకొండూర్ బీజేపీ అభ్యర్థి ఆరెపల్లి మెహన్‌ను ప్రజలు అధిక మెజార్టీతో గెలిపించాలని మండల కేంద్రంలో బీజేపీ పథకాలను ఇంటింటా తిరుగుతూ బీజేపీ రాష్ట్ర నాయకురాలు గాజుల స్వప్న శుక్రవారం ఇస్తృతంగా ప్రచారం చేశారు. మానకొండూర్ కేంద్రంలో బీజేపీ నాయకులు, మహిళలు ఇంటింటా ప్రచారం చేపట్టి కేంద్ర ప్రభుత్వం పథకానలు ప్రజలకు అవగాహన కల్పించారు. బీజేపీ అధికారంలోకి రాగానే ఏటా నాలుగు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల మహిళ అధ్యక్షురాలు సుమలత, తిమ్మాపూర్ అధ్యక్షురాలు వరలక్ష్మి, విజయలక్ష్మి, సుమలత, కవితచ తిరుపతి, శ్రీనివాస్, కొండ్ర సురేష్, ప్రదీప్‌యాదవ్ మహిళలు పాల్గొన్నారు.



జగిత్యాల వార్త

# బిఆర్ఎస్ పార్టీలో చేరిన పోరండ్ల యువకులు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల రూరల్ మండలం పోరండ్ల గ్రామానికి చెందిన 20 మంది యువకులు బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరగా కండువా వేసి ఆహ్వానించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్.అనంతరం పోరండ్ల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు దుంపల కరుణాకర్‌రెడ్డి ఎన్నికల ఖర్చుల నిమిత్తం 10 వేల రూపాయలను ఎమ్మెల్యేకు అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు ఆరే రవి,యూత్ అధ్యక్షులు తోట మహేష్,బాలు,అశోక్,లక్ష్మణ్,తదితరులు పాల్గొన్నారు.

# హోమ్ ఓటింగ్‌పై కలెక్టర్‌కు సీనియర్ సిటిజన్స్ కృతజ్ఞతలు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జిల్లాలో వయోవృద్దులకు,దివ్యాంగులకు హోమ్ ఓటింగ్ సౌకర్యం కల్పించినందుకు తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషను కలిసి పుష్పగుచ్ఛం అందించి కృతజ్ఞతలు తెలిపారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో కలెక్టర్‌ను కలిసి సీనియర్ సిటిజన్స్‌కు నవంబర్ 30 పోలింగ్ రోజున ప్రత్యేక క్యూ సౌకర్యం కల్పించాలని కోరారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హోమ్ ఓటింగ్‌పై వయోవృద్దులకు అవగాహన కల్పించి ధరఖాస్తులు చేయించిన సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్‌కుమార్ వారి సంఘ ప్రతినిధులను కలెక్టర్ అభినందించారు.సీనియర్ సిటిజన్స్‌కు నేరుగా వెళ్లి ఓటు వేసేందుకు ఎన్నికల అధికారులకు సూచిస్తామన్నారు.పోలింగ్ రోజున ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలని వయోవృద్దులందరు ఓటింగ్‌లో పాల్గొనేందుకు సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ప్రతినిధులు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్ రాష్ట్ర కార్యదర్శి జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,ఉపాధ్యాక్షుడు యండి యాకూబ్,ఆర్గనైజింగ్ కార్యదర్శి పి.అశోక్‌రావు,సయ్యద్ యూసుఫ్,వి.ప్రకాష్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమం కోసమే ధరణి పోర్టల్

**-ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం లాంటిది**
**-తెలంగాణా రాకముందు వచ్చాక అభివృద్దిని చూడండి**
**-గతంలో రైతుల, ధళితుల పరిస్థితి దయనీయంగా ఉండేది**
**-మంచిర్యాల జిల్లా ప్రజాశీర్వాద సభలో సీఎం కేసీఆర్**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, ప్రభాతవార్త





శుక్రవారం మంచిర్యాల జిల్లాలో జరిగిన ప్రజాశీర్వాద సభలో సీఎం కేసీఆర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం రాకముందు వచ్చాక అభివృద్ధి ఎలా ఉందో ప్రజలు ఆలోచించాలని, ఎన్నికలు వచ్చిన ప్రతిసారి అనేక పార్టీలు, వ్యక్తులు వస్తూ ఉంటారని, పార్టీల పరిస్థితిని,వ్యక్తుల గురించి పూర్తిగా ఆలోచించి ఓటు వేయాలని సూచించారు. ఓటు వజ్రాయుధం లాంటిందని, తమ తలరాతలను మార్చేది ఓటేనని అది ఏదో సరదా కోసం వేసేది కాదని అన్ని ఆలోచించి, అభివృద్ధి చూసి ఓటు వేయాలని అన్నారు. ఎవరు అభివృద్ధి చేశారో, ఏ పార్టీని గెలుపించాలో లాభనష్టాలు చర్చించి ఆలోచించి ప్రజలు ఓటు వేయాలని అన్నారు. పార్టీలు ప్రజల గురించి ఆలోచించినప్పుడు మాత్రమే తమకు న్యాయం జరుగుతుందని అన్నారు. 50సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ పరిపాలించాందని ఈ కాలంలో ప్రజా సంక్షేమమం ఎలా ఉండేదో ప్రజలకు తెలుసనని అన్నారు. కరెంటు సిరగా ఉండేదికాదని రైతుల పంటలకు సరిగా నీరులేక ఎండిపోయి రైతుల ఆత్మహత్యలు ఉండేవని అన్నారు. రైతు భీమా లేదని, కానీ నేడు రైతులు తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక అన్ని రకాల పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నామన్నారు. రైతుబంధు, రైతుభీమాతో రైతులకు ఎంతో ప్రయోజనం కలిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని కొట్లాడి సాధించుకున్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడకపోతే మంచిర్యాల జిల్లా ఏర్పాటు అయి ఉండేదా అని అన్నారు. మంచిర్యాల జిల్లా ఏర్పడడానికి ముఖ్య కారణమని మీ ఎమ్మెల్యే జిల్లా నాయకుల కృషేనని అన్నారు. ఆదిలాబాద్ దట్టమైన అడవి ప్రాంతం కావున అది ఎలాగో జిల్లాగానే ఉంది కాబట్టి మంచిర్యాల, నిర్మల్, ఆసిపాబాద్ నాలుగు జిల్లాలుగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక ఉమ్మడి ఆదిలాబాద్‌లో నాలుగు జిల్లాలో మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆడ పడుచులు ప్రసవం కోసం ప్రైవేట్ ఆస్పత్రుల చుట్టూ తిరిగే వృధా ప్రయాస తప్పిందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కార్పొరేట్ స్థాయి వస్తువులు కల్పించామని ఆడపల్లి పుడితే 13000, మగపిల్లాడు పుడితే 12000 ఇవ్వడం జరుగుతుందన్నారు. వారికి ఎలాంటి కష్టం కలగకుండా అంబులెన్స్‌లో ఇంటి వద్దకు సుఖంగా చేరేలా చూస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ నాయకులు రైతులకు 3గంటలు మాత్రమే కరెంటు ఇస్తానడం వారి విజ్ఞతను తెలియజేస్తుందన్నారు. రైతుల కష్టాలు తీర్చడం కోసమే ధరణి పోర్టలన ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. ఎలాంటి ఆక్రమాలు జరుగకుండా, రైతులకు సంబంధించిన సంక్షేమ పథకాలు వాటికి సంబంధించిన ప్రతిధి, నేరుగా బ్యాంకు ఖాతాలో జమ అవుతుందన్నారు. పది సంవత్సరాల పానలో కరువులేదు, మత కల్లోఆలు లేవు, శాంతియుతంగా పాలన కొనసాగుతుందన్నారు. కాంగ్రెస్ హయాంలో ఎలాంటి పాలనను అందించారో ప్రజలు గమినిస్తారని అన్నారు. సమాజంలో దళితులు ఆణచివేతకు గురవుతూనే వచ్చారని తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చాక కాంగ్రెస్ పాలకులుదళితుల గురించి పట్టించుకుని ఉంటే ఈ దమనీయ పరిస్థితి ఉండేది కాదని, బిఆర్ఎస్ దలితులను అన్ని వధాల ఆదుకునేందుకు ముందుకు వస్తున్నామనాననరు. సన్న బియ్యం అందజేయడం జరుగుతుందన్నారు. గత కాంగ్రెస్ హాయంలో పెన్షన్ 200 ఉంటే ఇప్పుడు 2000 అయిందన్నారు. ప్రతి వారి గురించి ఆలోచించడం జరుగుతుందని అన్నారు. గిరిజనులకు పోడు పట్టాలు అందజేయడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక రైతులకు 24గంటల పాటు కరెంటు పోకుండా సాగుకు నీరందించే విధంగా చేస్తున్నామన్నారు. వృద్దాప్య, దివానయంగులకు, ఒంటరి మహిళలకు పెన్షన్, రైతుబంధును అంచెలంచెలుగా పెంచుతూ వారి ఖాతాలో జమ చేయడం జరుగుతుందని ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నామని ఆయన తెలిపారు. తెలంగాణ రాక ముందు ప్రజలు, రైతులు ఎన్నో ఇబ్బందులకు గురయ్యారని, రాష్ట్ర ఏర్పాడ్డాక అన్ని విధాల అభివృద్ధి జరుగుతుందని అభ్యర్థుల గురించి, ఆలోచించి మీ అమ్యూలమైన ఓటు వేయాలన్నారు. బిఆర్ఎస్ గెలిస్తేనే అభివృద్ధి జరుగుతుందన్నారు. ఈలాగే త్వరలో తెల్ల రేషన్ కార్డు ఉన్నవారందరికి సన్న బియ్యన్ని పంపీణీ చేయడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ గెలిచిన బిజేపి గెలిచినా, రాష్ట్రం తిరోగమనమే రైతు బంధుకు రామ్ రామ్, దళిత బంధుకు జై భీమ్ కరెంటును కాటగలుపుతారు. ఓటు మీ ఆయుధం, ఏ ప్రభుత్వం కావాలో ఆలోచించి ఓటేయ్యండి. కాంగ్రెస్‌కు 11 నోట్లో తలపెట్టి తెలంగాణను సాధించుకున్నది తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెవర్చేందకేనని, రాష్ట్రం నూతనంగా ఏర్పడినప్పుడు తలసరి ఆదాయం విషయంలో 16వ స్థానంలో ఉన్నది, ఈ రోజు దేశానికి తలమానికంగా తెలంగాణ రాష్ట్రం నెంబర్ వన్‌గా నిలిచింది. బిఆర్ఎస్ ప్రభుత్వం సంకల్పించిన ప్రతి పథకం సామాన్యడికి చేరువయ్యేలా కుల, మత వివక్ష లేకుండా తెలంగాణలోని ప్రతి కుటుంబం పురోభివృద్ధి దిశగా పయనిస్తుంది. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మనం సాధించిన ప్రగతి దేశానికే దిక్సూచిగా మారిందని ఆయన తెలిపారు. నేను ప్రవేశపెట్టిన ప్రతి పథకం నా మానస పుత్రికలని అందరికి చేరువచ్చేలా వాటిని కొనసాగిస్తామని నేను మాట ఇస్తున్నానని ఆయన తెలిపారు. తెలంగాణ సాధించుకోకుంటే మంచిర్యాల జిల్లాగా, ఏర్పడేదా అని, ఇంత అభివృద్దిని చూసే వాళ్లమా అని ఆయన అన్నారు. కాంగ్రెస్‌క వాళ్లకి బీజేపి వాళ్ళకి రైతు బధు అంటే ఇష్టం లేదు,దళిత బంధు అంటే నచ్చదు, పెన్షన్లు ఇవ్వడం చేతకాదు, రైతులకు కరెంటన మేము నిర్వీరామంగా ఇస్తుంటే ప్రతిపక్షాల వాళ్లు మూడు గంటలు చాలంటునాననరు. వాళ్లు గెలిస్తే రైతు బంధుకు రామ్ రామ్ చెప్తారు. దళిత బంధుకు జై భీమ్ అంటారు. కరెంటును అయితే కాటగలుపుతారని ఆయన ఎద్దేవా చేశారు. కాంగ్రెస్‌కు 11సార్లు అవకాశం ఇచ్చిన ఎలాంటి అభివృద్దిని కళ్ల చూడలేదు మళ్లీ సిగ్గు లేకుండా ఇంకోకసారి అవకాశం ఇవ్వండి అని అడుగుతున్నారు. కాంగ్రెస్ వాళ్ల నీచ సంస్కృతిని కాల రాయాలన్నారు. లాభాల్లో ఉన్న సింగరేణిని నష్టాల బాటలోకి నెట్టి చేసిన అప్పులు కట్టలేక ఆ నష్టాన్ని పూడ్చడానికి 49 శాతం వాటాను కేంద్రానికి అమ్ముకున్న ఘన చరిత్ర కాంగ్రెస్ అన్నారు. ఈ సభా ప్రాంగణం చూస్తే దివాకర్ రావు గెటువు ఖాయమని తెలిసిపోతుంది. మంచిర్యాల ఓటర్లు తెలివైన వాళ్లని ఆలోచించే ఓటు వేస్తారని, మరోసారి బిఆర్ఎస్ ప్రభుత్వమే ఏర్పాటు అవుతుందని, ఈ ఎన్నికలలో నిలబడ్డ వ్యక్తి గుణగణాలను ఆయన ఏ పార్టీకి చెందిన వాడు, పార్టీ యొక్క గత చరిత్రను దృష్టిలో ఉంచుకొని ఓటు వేయాలని కోరారు. మీరు వేసే ఓటు మీ ఐదు సంవత్సరాల భవిష్యత్తును నిర్ణయిస్తుందని, గుడ్డిగా ఓటు వేయకుండా పూర్తి ఆలోచనలతో ఓటు వేసి పని చేసే అభ్యర్థిని, దివాకర్ రావును గెలిపించాలని ఆయన కోరారు. బిఆర్ఎస్ ప్రభుత్వం వస్తే రైతు బంధును 16,000 దళిత బంధును అందరికి చేరువైయ్యేలా చేస్తామని పెన్షన్లలను క్రమంగా పెంచి పూర్తిస్థాయిలో అమలయ్యేలా చూస్తానని అందరికి ముఖ్యంగా హామీ ఇస్తున్నానని సీఎం కేసీఆర్ తెలిపారు. ధరణిని తీసేస్తే మళ్ళీ దళారులు పెరుగుతారని, మళ్ళీ వాళ్ళ చుట్టూ తిరిగే కర్మ మనకేందని ధరణి వల్ల రైతులకు

## మైనారిటీలకు 4శాతం రిజర్వేషన్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదే


గోదావరిఖని, ప్రభాతవార్త.

మైనారిటీలకు 4శాతం రిజర్వేషన్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని కాంగ్రెస్ రామగుండం అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. గాంధీనగర్‌లోని మజీద్ వద్ద శుక్రవారం మైనారిటీ సోదరులను ఆయన కలుసుకొని చేతి గుర్తుకు ఓటు వేసి ఒక్క అవకాశం ఇవ్వాలని శుక్రవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూకాంగ్రెస్ ప్రభుత్వంలో మైనారిటీలకు 4శాతం రిజర్వేషన్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని అన్నారు. కెసిఆర్ చెప్పిన మైనారిటీలకు 12శాతం రిజర్వేషన్ ఇవ్వకుండా మైనారిటీలను మోసం చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని, చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్పొరేటర్లు, మైనారిటీ సోదరులు పాల్గొన్నారు.

## ఆదిలాబాద్ వార్త

## కన్నుల పండుగగా కార్తీక దీపోత్సవం

జన్నారం, ప్రభాతవార్త



జన్నారం మండల కేంద్రంలో కార్తీక దీపోత్సవం కన్నుల పండుగగా జరిగింది. గురువారం రాత్రి స్థానిక శ్రీ ఆంజనేయస్వామి, శ్రీ మహాలక్ష్మీ దేవాలయంలో కార్తీకమాసాన్ని పురస్కరిచుకొని ఆలయ పూజరి గుండి గణేష్ శర్మ ఆధ్వర్యంలో కార్తీక దీపోత్సవం కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ దీపోత్సవం సందర్భంగా పురోహితులు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల అనంతరం సహస్రదీపాలంకరణ కార్తీకదీపం కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులు దీపాలను వెలిగించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గీతా సతనసంగ్ సభ్యులు శ్రీ భజరంగబలి సభ్యులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆర్థికంగా వెనుకబడ్డ కుమ్మరులను ఆదుకోవాలి

జన్నారం, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రంలో ఆర్థికంగా వెనుకబడ్డ కుమ్మరులను ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర కమ్మర్ల సంఘం గౌరవ అధ్యక్షులు కోడూరి చంద్రయ్య అన్నారు. శుక్రవారం రోజున మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కుమ్మరులను వ్యాపారాలు లేక ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారందరని ప్రభుత్వం చేయూతనిచ్చి ఆదుకోవాలని ఆయన అన్నారు. ఆదిలాబాద్ జిల్లాలో మట్టి రంజాన్‌లకు ఒక గోదాం నిర్మించాలని రంజాన్‌ల వ్యాపారం చేసుకునేవారికి ఆర్థిక సహాయం అందించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో సుమారు 300 కుమ్మరుల కుటుంబాలు ఉన్నాయని వీరిలో సుమారుగా సగం కుటుంబాలు మల్లి పాత్రలు రంజాన్‌లు తయారుచేస్తూ అమ్ముకొని జీవిస్తారని ఆయన అన్నారు. వీరందరు కేవలం వేసవి కాలంలో మాత్రమే మట్టి పాత్రలు తయారు చేసి వాటిని అమ్ముకొని జీవిస్తారని మిగతా రోజులలో కూలీ పనులకు వెళ్లి కుటుంబాలను పోషించుకోవాలని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వీరందరికి కులవృత్తులలో శాశ్వత పని ఉండేలా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

## జిల్లా స్థాయి ఎస్‌జీఎఫ్ క్రికెట్ పోటీల ఎంపిక

రామగిరి-ప్రభాతవార్త

పెద్దపల్లి జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రికెట్ పోటీల క్రిడాకారుల సెలక్షన్ సెంటినరికాలని జేఎన్టీయూ కళాశాల గ్రౌండ్ లో నిర్వహించారు.అండర్14,అండర్17 విద్యార్థులను సెలక్షన్ చేసినట్లు పెద్దపల్లి జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆర్గనైజింగ్ సెక్రెటరి కొమురోజు శ్రీనివాస్ తెలిపారు.ఈ ఎంపికలో జిల్లా నుండి 300 మంది విద్యార్థులు హాజరయ్యారు.ఈ సెలక్షన్ పోటీలు పెద్దపల్లి జిల్లా డివైఎస్ఓ ఏ.సురేష్,జేఎన్టీయూ కళాశాల పీడీ పి.కృష్ణారెడ్డి,ఎస్‌జీఎఫ్ కార్యదర్శి వేల్పుల సురేందర్ సమక్షంలో జరిగాయి.సెంటినరికాలని జేఎన్టీయూ కళాశాల గ్రౌండ్ లో ఈనెల 24న అండర్17.27న అండర్14 జిల్లాస్థాయి క్రికెట్ పోటీలు నిర్వహిస్తామని వారు తెలిపారు.

# ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు పోలీసు అధికారులు, సిబ్బంది సహకరించాలి

**మావోయిస్టు ప్రాబల్యం ఉన్న ప్రాంతాల్లో, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో పటిష్ట భద్రత ఏర్పాటు**

**జిల్లా ఎస్పి కె. సురేష్‌కుమార్**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ,ప్రభాతవార్త :






ఎన్నికలు సజావుగా, శాంతియుతంగా, నియమనిబ్ధంగా నిర్వహించేందుకు ప్రతీ ఒక్క పోలీస్ పోలీస్ అధికారి, సిబ్బంది కృషిచేయాలని , మావోయిస్టు ప్రాబల్యం ఉన్న ప్రాంతాల్లో , సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో పటిష్ట భద్రత ఏర్పాటు చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పి కె.సురేష్ కుమార్ ఐపీఎస్ అన్నారు. సార్వత్రిక ఎన్నికలు మరికొద్ది రోజుల్లో జరగున్న నేపథ్యంలో ఎన్నికలు బందోబస్తు కోసం జిల్లా పోలీస్ యంత్రాంగంతో పాటు ఇటీవల పెద్ద సంఖ్యలో జిల్లాకు వచ్చిన సీఆర్‌పిఎఫ్ బలగాలకు జిల్లా ఎస్పి కె.సురేష్ కుమార్ ఐపీఎస్ ఎన్నికల విధులు, భద్రత చర్యల గురించి శుక్రవారం సమావేశం నిర్వ హించారు. ఆసిఫా బాద్ పాత కలెక్టరేట్ భవనం, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, బెండారాలో సీఆర్‌పిఎఫ్ బలగాలకు ఎన్నికల విధులు, భద్రత చర్యల గురించి వివరించారు. ఎన్నికలు సజావుగా, నియమ బద్ధంగా నిర్వహించేందుకు సీఆర్‌పిఎఫ్ అధికారులు , సిబ్బంది కృషి చేయాలని అన్నారు. ఓటర్లు శాంతియుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకునే చూసేలా బాధ్యత మన పోలీస్ శాఖదే అని అన్నారు. సంఘ వ్యతిరేక శక్తుల కార్యక్రమాలను అడ్డుకోవడం హింసాత్మక సంఘటనలు, అవాంచనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని, ముందుస్తుగా తీసుకునే జాగ్రత్తల గురించి వివరించారు. ఎన్నికలకు ముందు ఎన్నికలు జరుగుతున్నప్పుడు ఎన్నికల తర్వాత శాంతిభద్రతలను కాపాడడం చాలా ముఖ్యమని పేర్కొన్నారు. పోలీస్ అధికారులు, సిబ్బంది ఓటర్లతో హుందాగా, మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని అన్నారు. ఎన్నికలకు ఎవరు ఆటంకం కలిగించిన ఉక్కు పాదంతో అణిచివేయడానికి పూర్తి సిద్ధంగా ఉండాలని, వెంటనే పై అధికారుకలు తెలపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఆర్‌పిఎప్ కమాండెంట్ బిజేందర్‌కుమార్, డిప్యూటీ కమారెండెంట్ బ్రజేంద్ర కుమార్, ఆసిఫాబాద్ డిఎస్పి వెంకటరమణ, ఆసిఫాబాద్ సీఐ రాజు, వాంకిడి సీఐ శ్రీనివాస్, వాంకిడి ఎస్ఐ సాగర్, ఆసిఫాబాద్ ఎస్ఐ మహేందర్ పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు విధిగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

**-జిల్లా ఎన్నికల అధికారి**

**బదావత్ సంతోష్**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త



శాసనసభ నియోజకవర్గ సాధరణ ఎన్నికల సందర్భంగా ఈ నెల 30వ తేదీన జరగనున్న పోలింగ్‌లో అర్హత గల ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా పాలనాధికారి బదావత్ సంతోష్ తెలిపారు. శుక్రవారం 004-మంచిర్యాల నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో జరుగుతున్న పోస్టలన బ్యాలెటన ప్రక్రియను రిటర్నింగ్ అధికారి, రాజస్వ మండల అధికారి రాములుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా పాలనాధికారి మాట్లాడుతూ సాధారణ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని 002-చెన్నూర్ (ఎస్‌సి) నియోజకవర్గంలో 227, 003-బెల్లంపల్లి (ఎస్‌సి) నియోజకవర్గంలో 227, 004-మంచిర్యాల నియో జకవర్గంలో (2 సహాయక పోలింగ్ కేంద్రాలను కలునుకోని) 289 మొత్తంగా 743 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ నెల 30వ తేదీన ఉదయం గం॥ల నుండి 4గం॥ల వరకు ఓటింగ్ కార్యక్రమం జరుగుతుందని అర్హత గల ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తి సౌకర్యాలు కల్పించడం జరిగిందని, దివ్యాంగులు, వయోవృద్ధులు గర్భిణుల కొరకు ర్యాంపు, వీల్ చైర్స్ సదుపాయం కృంచడం జరిగిందని తెలిపారు. నూతనంగా నమోదైన ఓటర్లకు జాబితాలో ఉన్న ఓటర్లకు మూత్ స్థాయి అధికారుల ద్వారా సమాచార ఓటరు స్లిప్పులను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. పోలింగ్ రోజున ప్రభుత్వంచే జారీ చేయడం గుర్తింపు కార్డులలో ఏదైనా ఉపయోగించుకొని ఓటు వేయవచ్చని తెలిపారు. రాజ్యాంగం దేశ ప్రజలకు కల్పించిన ఓటు హక్కును ఖచ్చితంగా వినియోగించుకొని సమర్థవంతమైన నాయకత్వాన్ని ఎన్నుకోవాలని తెలిపారు. అత్యవసర సేవలు అందిస్తున్న వారు, ఎన్నికల విధులు కేటాయించబడిన అధికారులు, సిబ్బంది భారీ ఎన్నికల సంఘంచే జారీ చేయబడిన పోలింగ్ ఆథారిటి పాస్లు పొందనున్న ప్రింట్, ఎలక్ట్రానిక్ మీఇయా ప్రతినిధులకు కల్పించిన పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలిపారు. అనంతరం మంచిర్యాల పట్టణంలోని హమాలివాడలో హోమ్ ఓటింగ్ కొరకు దరఖాస్తు చేసుకున్న ఓటరు తన ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా దివ్యాంగులు, 80సం॥ల వయస్సు పైబడిన వయోవృద్ధులు ఇంటి వద్ద ఉండి తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు భారత ఎన్నికల సంఘం వీలు కల్పించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కెరీర్ గైడెన్స్‌పై విద్యార్థులకు అవగాహన

గంభీరావుపేట, ప్రభాతవార్త:

కెరీర్ గైడెన్స్‌పై గంభీరావుపేట మండల కేంద్రంలోని డిగ్రీ కళాశాల విద్యార్థులకు శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పిట్ల దాసు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు చదువుతుండగానే కమ్యూనికేషన్ స్కిల్స్, సాఫ్ట్ స్కిల్స్‌పై నైపుణ్యాలను పెంచుకోవాలని మరియు అర్థమెటిక్‌పై కనీస అవగాహన కల్గిఉండాలని సూచించారు. డిగ్రీ పూర్తయిన తర్వాత తల్లితండ్రులపై ఆధారపడకుండా తమ సొంతంగా ఉద్యోగం సంపాదించుకోవాలని కోరారు. టాస్క్‌పోర్స్‌లో విద్యార్థులు తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. శిక్షణ తరగతులను శ్రద్ధగా విని నైపుణ్యాలను పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో టాస్క్‌పోర్స్ కో-ఆర్గినేటర్ శ్రావణ్‌కుమార్, అధ్యాపకులు శ్రీవల్లి, అంజనేయులు, ఆదివిష్ణు, ధర్మపురి, వాణి, బిక్షమయ్య, మనోహార్, కృష్ణప్రసాద్, విజయ్, రాజేష్, మహేష్, శైలజ, ఉమారాణి, శిరీష, శ్రావణిలతో పాటు పలువురు పాల్గొన్నారు.



# కుమురంభీం ఆసిఫాబాద్ వార్త

# గురుకుల ప్రధానోపాధ్యాయురాలికి డాక్టరేట్

ఆసిఫాబాద్ రూరల్ ,ప్రభాతవార్త :



కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో విధులు నిర్వహిస్తున్న గురుకుల ప్రధానోపాధ్యాయులు సృజనా దేవి డాక్టరేట్ లభించినట్లు సిబ్బంది శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. శాతవాహన యూనివర్సిటి బిజిసెన్ మెనేజ్మెంట్ విభాగ పరిశోధకురాలు వొడ్నాల సృజన దేవికి విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ ఎస్‌వి శ్రీరంగ ప్రసాద్ డాక్టరేట్‌ను ప్రకించినట్లు తెలిపారు. ఈమె ఏ స్టడి ఆన్ వర్క్ లైఫ్ బ్యాలెన్స్ ఆఫ్ ఎంప్లాయిస్ ఇన్ బ్యాంకింగ్ సెక్టార్ విత్ రిఫరెన్స్ టు ఎస్బిఐ, హెచ్డిఎఫ్సి బ్యాంక్స్ ఇన్ తెలంగాణ అనే అంశాలపై విభాగ సహాయ ఆచార్యులు డాక్టర్ ఇ. మనోహర్ పర్యవేక్షణలో పూర్తి చేసినట్లు వివరించారు. కరీంనగర్ జిల్లాకు చెందిన ఈమె ప్రస్తుతం ఆసిఫాబాద్‌లోని బాలికల మహాత్మ జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజ్(ఎంజేపిటిబిసిడబ్ల్యూఆర్) ప్రిన్సిపల్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా పలువురు బోధన బోధనేతర సిబ్బంది పరిశోధకులు, విద్యార్థులు అభినందించారు.

# ఏసీబి వలలో చింతలమానేపల్లి ఎస్ఐ

చింతలమానేపల్లి ,ప్రభాతవార్త :







కుంమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా చింతలమానేపల్లి మండల ఎస్ఐ వెంకటేష్ లంచం తీసుకుంటూ శుక్రవారం ఏసీబి వలకు చిక్కాడు. ఈ మేరకు ఏసీబి డీఎస్పి రమణమూర్తి వివరాలను తెలిపారు. మండలంలోని దిందా గ్రామానికి చెందిన ఓ వివాహిత మహిళ ఇంట్లో కుటుంబ కలహాలతో ఇంటి నుండి గత నెల 2న మహారాష్ట్రలోని అహెరికి వెళ్లింది. ఆమెకి దిందా గ్రామానికి చెందిన యువకుడు డోకె ప్రశాంత్ సహకరించాడు. ఈ ఘటనలో స్థానిక పోలీస్‌స్టేషన్‌లో మిస్సింగ్ కేసు నమోదైంది. చింతలమానేపల్లి ఎస్ఐ వెంకటేష్ డెకో ప్రశాంత్‌ను 70 వేల రూపాయలు లంచంగా డిమాండ్ చేయగా చివరికి 20 వేల రూపాయలకు ఒప్పందం కుదిరింది. ప్రశాంత్ ఏసిబిని ఆశ్రయించడంతో హోంగార్డ్ జనార్ధన్‌కు లంచం డబ్బులు ఇస్తుండగా ఏసీబి పోలీసులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఎస్ఐ వెంకటేష్‌ను ఏసీబి కోర్టులో ప్రవేశపెట్టనున్నట్లు వారు తెలిపారు.

## అభివృద్ధి కోసం పాటుపడే వారికే మద్దతివ్వాలి

**- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్**

**ధర్మపురి,ప్రభాతవార్త :** గత పదేళ్ల బారాస కాలంలో ముఖ్యమంత్రి కెసిఆర్ సహకారంతో ధర్మపురి నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేయడం జరిగిందని,నియోజకవర్గం అభివృద్ధి కోసం పాటు పడేవారికే రానున్న ఎన్నికల్లో ప్రజలు మద్దతు తెలపాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి ధర్మపురి నియోజకవర్గ బారాసా ఎమ్మెల్యే అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ అన్నారు.ధర్మారం మండలం బంజెరుపల్లి గ్రామానికి చెందిన యువసేన నాయకుడు తొర్తి రవి శుక్రవారం ధర్మపురిలో బారాసా పార్టీ కార్యాలయంలో మంత్రి సమక్షంలో బారాసా పార్టీలో చేరారు.అనంతరం అదే మండలంలోని కొత్తూరు గ్రామానికి చెందిన యువకులు బారాసా పార్టీలో చేరగా మంత్రి వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బారాసా ప్రభుత్వంలో సంక్షేమ పథకం అందని ఇల్లు లేదని,ముఖ్యమంత్రి కెసిఆర్ అన్నివర్గాల ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు.కాంగ్రెస్‌పార్టీ వారు హామీ ఇచ్చిన పథకాలు వారు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో అమలు చేయడం లేదని,కేవలం



అధికారం కోసమే మోసపూరితమైన హామీలు ఇస్తున్నారని ఆరోపించారు.కాంగ్రెస్ హామీలను నమ్మి మోసపోవద్దని తెలంగాణను తెచ్చింది కెసిఆర్‌నే,రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేది కెసిఆర్‌నేనని అన్నారు.రానున్న ఎన్నికల్లో బారాసకు మద్దతు తెలిపి తనను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బారాస ప్రజాప్రతినిధులు,నాయకులు,స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంట్రాక్టు కార్మికుల సమస్యల సాధన కోసం ఉద్యమం చేస్తా

**- రామగుండం అసంఘటిత కార్మికుల కోసం ఇఎస్ఐ ఆసుపత్రి నిర్మించి తీరుతా**

**- ఎన్టీపీసీ కాంట్రాక్టు కార్మికులను కలిసి కాంగ్రెస్ అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్**



**గోదావరిఖని, ప్రభాతవార్త:** కాంట్రాక్టు కార్మికుల సమస్యల సాధన కోసం ఉద్యమం చేస్తానని కాంగ్రెస్ రామగుండం అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. ప్రజాదీవెన యాత్రలో భాగంగా శుక్రవారం ఎన్టీపీసీ కాంట్రాక్ట్ వర్కర్స్ గేట్ మీటింగ్‌లో జరిగిన ప్రచారంల ఆయన పాల్గొని మాట్లాడారు. ముందుగా కాంట్రాక్టు జెఎసి నాయకులు ఇచ్చిన వినతి పత్రాలపై స్పందించి, వాటి పరిష్కారం తప్పక చూపిస్తానని మాట ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా కాంట్రాక్టు కార్మికులు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని, బతుకు భారం మారి వేదన పడుతున్న కాంట్రాక్టు కార్మికుల సమస్యలు ప్రస్తుత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో గత కొంత కాలంగా పెండింగ్‌లోనే ఉన్నాయని అన్నారు. కార్మికుల సమస్యలపై బిఆర్ఎస్ పాలకులు మొసలి కన్నీరు కార్చేందుకు తప్పితే ఎక్కడా కూడా స్పందించి, సమస్యల పట్ల పరిష్కారం చూపిన పాపాన పోలేదని, కార్మికుల సోదరులారా నా తల్లిదండ్రుల సాక్షిగా ఒట్టేసి చెబుతున్నానని, ఎన్టీపీసీ కాంట్రాక్టు కార్మికుల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్నానని అన్నారు. కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనం అమలయ్యే విధంగాపోరాడుతానని, డిపెండెంట్ ఉద్యోగాలు సత్తా ఉన్నంత వరకు వయస్సుతో సంబంధం లేకుండా అవకాశం కల్పిస్తానని, ప్రతి కార్మికుని వైద్య సదుపాయం అందుబాటులో ఉండే విధంగా పారిశ్రామిక క్షేత్రంలో అతి పెద్ద ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మించి, కార్మికులకు వైద్య సదుపాయం అందుబాటులోకి తీసుకు వస్తానని, అలాగే కార్మికులకు ప్రమాద బీమా 10లక్షల రూపాయల వరకు కేటాయిస్తామని, ఈపిఎఫ్, ఈఎస్ఐ, హెచ్ఆర్ఎ, టిఎ, డిఎ అలాగే ప్రభుత్వ ఉద్యోగులతోపాటు సమానంగా అన్ని సౌకర్యాలు కాంట్రాక్టు వర్కర్స్‌కు చెందాలని, అవసరమైతే దేశ రాజధాని ఢిల్లీ నడి బొడ్డున పోరాడడానికి కూడా వెనుకాడేదని లేదని అన్నారు. నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కాంట్రాక్టు కార్మికులు, జెఎసి యూనియన్ నాయకులు, కాంగ్రెస్ నాయకులు, వివిధ విభాగాల అధ్యక్షులు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, కార్యకర్తలు తదితరులున్నారు.

## కాళేశ్వరం ప్రాజెక్టు భూ నిర్వాసితులకు అండగా ఉంటా

**- రెండుసార్లు బిఆర్ఎస్ పార్టీకి ఓట్లువేస్తే అన్యాయం చేశారు**

**- ఆరుగ్యారెంటీలతో అండగా కాంగ్రెస్ అండగా ఉంటుంది**

**- కాంగ్రెస్ అభ్యర్థి శ్రీదర్‌బాబు**

**మంథని - ప్రభాతవార్త :** మంథని నియోజకవర్గంలో బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టుతో సిరిపురం గ్రామం నుండి అంబట్‌పల్లి గ్రామం వరకు రైతులు అన్నివిధాలుగా నష్టపోయారని కాళేశ్వరం ప్రాజెక్టు భూ నిర్వాసితులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ప్రభుత్వం ఏర్పడిన వెంటనే భూనిర్వాసితుల సమస్యలను పరిష్కరిస్తానని మంథని కాంగ్రెస్ అభ్యర్థి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. శుక్రవారం మంథని మండలంలోని సిరిపురం, ఉప్పట్ల, పోతారం, విలోచవరం, నాగారం, గుంజపడుగు, కన్నాల, మల్లెపల్లి గ్రామాల్లో నిర్వహించిన ఎన్నిక ప్రచార కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ అభ్యర్థి శ్రీధర్‌బాబుకు గ్రామాల్లో ప్రజలు నీరాజనాలు పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు మూలంగా బ్యాక్‌వాటర్‌తో నష్టపోతున్న రైతులకు ప్రభుత్వం ఇంతవరకు పరిహారం ఇవ్వలేదని దీనితో చాలామంది రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు మూలంగా ముంపు సమస్యలు భవిష్యత్తులో తలెత్తకుండా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే పరిష్కార మార్గం చూస్తామన్నారు. అదేవిదంగా సిరిపురం నుండి అంబట్‌పల్లి వరకు గోదావరినదికి కరకట్టల నిర్మాణం చేపట్టుతామన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాల్లో కొత్తగా ఎవరికి రేషన్‌కార్డు ఇవ్వలేదని రేషన్ దుకాణాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే 9రకాల నిత్యవసర సరుకులు బంద్ చేశారన్నారు. రేషన్‌దుకాణాలు కేవలం బియ్యం దుకాణాలుగా మారాయన్నారు. రాష్ట ప్రజలకు పూర్తిస్థాయిలో అభివృద్ధి సంక్షేమం దరిచేరాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలని అవినీతి మయమైన బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల సమస్యలను పరిష్కరించటంలో విఫలమైందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఏర్పడిన వెంటనే రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేస్తుందని అదేవిధంగా ఆరుగ్యారెంటీ పథకాలతో ప్రజలకు అండగా ఉంటుందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను మభ్యపెడుతూ పబ్బం గడుపుతుందని కెసిఆర్ మాయ మాటలను ప్రజలు మరోసారి నమ్మి మోసపోవద్దని ఆయన అన్నారు. బిఆర్ఎస్ పాలనలో నిత్యవసర దరలు ఆకాశాన్ని అంటాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయంలో రూ. 185కే అమ్మ హస్తం పేరుతో నిత్యవసర సరుకులు అందించామన్నారు. రేషన్‌షాపు కేవలం బియ్యం దుకాణంగా మారిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రేషన్‌షాపుల్లో సన్నబియ్యంతో పాటు నిత్యవసర సరుకులు అందిస్తామన్నారు. అర్హులందరికి రేషన్‌కార్డులు పార్టీలకు అతీతంగా అందిస్తామన్నారు. అదేవిదంగా కాం గ్రెస్ ప్రభుత్వంలో సబ్సీడీ ఇచ్చే



విదంగా కార్యక్రమాలను ఏర్పాటు చేయటం జరుగుతుందన్నారు. అదేవిధంగా మహిళలకు రూ.500 గ్యాస్ సిలెండర్, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించటం జరుగుతుందన్నారు. రాష్టంలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీయేనని అధికారంలోకి వచ్చిన వెంటనే సోనియాగాంధీ ప్రకటంచిన ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేయటం జరుగుతుందన్నారు. మహిలక్ష్మి పథకం ద్వార ప్రతి మహిళలకు నెలకు రూ. 2,500, రైతు భరోసాకింద రూ.2లక్షలు రుణమాపీ, ఎకరానికి రూ. 15వేలు, కౌలు రైతుకు రూ.12వేలు వరిపంటకు రూ.500 బోనస్ అందించటం జరుగుతుందన్నారు. అదేవిధంగా ప్రతి కుటుంబానికి 200 యూనిట్లు ఉచితం అందించటం జరుగుతుందన్నారు. ఇల్లులేని వారికి ఇంటిస్థలంతో పాటు ఇల్లు నిర్మాణం కోసం రూ.5లక్షలు అందించటం జరుగుతుందన్నారు. ఉద్యమకారులకు ఇంటిస్థలం, యువవికాసం కింద విద్యార్థులకు రూ.5లక్షల వరకు భరోసా కార్డును అందిస్తుందన్నారు.నిరుద్యోగులకు భృతి వారికి జాబ్ క్యాలెండర్ విడుదల చేయటం జరుగుతుందన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించి గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, ఎంపిపి కొండ శంకర్, ఎంపిటిసి గుమ్మడి సత్యవతి రాజయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీరంభట్ల సంతోషిణి, కిసాన్‌సెల్ జిల్లా చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి, శశిభూషణ్‌కాచే, కాంగ్రెస్‌పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి జనగామ నర్సింగరావు, కార్యదర్శి నూకల బానయ్య, మాజీ ఎంపిటిసి ఎడ్ల సత్యనారాయణ, మండల ప్రచార కన్వీనర్ ఒడ్నాల శ్రీనివాస్, వర్కింగ్ ప్రసిడెంట్ బూడిద శంకర్, ఎస్సీసెల్ డివిజన్ అధ్యక్షుడు మంతని సత్యం, నాయకులు శ్రీరంభట్ల శ్రీనివాస్, సర్పంచ్‌లు బడికెల నర్సయ్య, జాగరి స్వప్న సదానందం, చెన్నవేన సదానందం, చిదురాల మంగ దామోదర్‌రెడ్డి,బూడిద మల్లేష్ మంథని కౌన్సిలర్ పెంద్రు రమసురేష్‌రెడ్డి తో పాటు కాం గ్రెస్ నాయకులు ఎడ్ల శ్రీనివాస్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## పెద్దపల్లి ప్రజలు మరోసారి ఆశీర్వదించి గెలిపిస్తే పెద్దపల్లి జిల్లాను మరింత అభివృద్ధి చేస్తా

**- ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి**



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** పట్టణంలో స్థానిక అమర్‌నగర్ సెంటర్‌లో శుక్రవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా పెద్దపల్లి బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్ రెడ్డి బాబాయ్ హోటల్‌లో ఛాయ్ తయారు చేస్తూ ఓట్లు అభ్యర్థించారు. గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పెద్దపల్లి పట్టణంలో అనేక సమస్యలు నెలకొని ఉండేవని, తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం సిఎం కెసిఆర్ దార్శనికతత్వంలో పెద్దపల్లి జిల్లాను ఏర్పాటు చేసి జిల్లా ప్రాంత ప్రజలకు పరిపాలన సౌలభ్యం కోసం నూతన కలెక్టరేట్ ఏర్పాటు చేసినారని, అదేవిధంగా పట్టణంలో ప్రతి గడప గడపకు మిషన్ భగీరథ తాగునీరు అందిస్తున్నామని పేర్కొన్నారు. అదేవిధంగా గుండమ్మ చెరువును మినీ ట్యాంక్ బండ్‌గా మార్చామని, 24గంటలు విద్యుత్ నిరంతరాయంగా అందిస్తున్నామని, మైనారిటీ పేద ప్రజలకు షాదిముబారక్, మైనారిటీ బంద్‌తోపాటు తెలంగాణ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతుందని అన్నారు. ఈ నెల 30న జరిగే ఎన్నికలలో దాసరి మనోహర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. అదేవిధంగా టిఆర్ఎస్ పార్టీని బలపరిచి, రాష్ట్రంలో సిఎం కెసిఆర్ మూడోసారి అధికారంలో ఉంటేనే తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని, అదేవిధంగా పెద్దపల్లి పట్టణాన్ని మరింత అభివృద్ధి దిశగా ముందుకు తీసుకు వెళ్లొచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, యువకులు, ప్రజలు పాల్గొన్నారు.

## నియోజకవర్గం అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తా... ఆదరించడండి

**- బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డా.కల్వకుంట్ల సంజయ్**

**మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :** కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తానని...నన్ను ఆదరించి కారు గుర్తుకు ఓటు వేయాలని బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డా.కల్వకుంట్ల సంజయ్ తెలిపారు. శుక్రవారం మెట్‌పల్లి మండలంలోని చౌలమద్ది గ్రామంలో బిఆర్ఎస్ ఎన్నికల ప్రచారంను బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డా.కల్వకుంట్ల సంజయ్ నిర్వహించారు. ఈ మేరకు ఆయా గ్రామాల్లో ప్రజలు భారీ ఎత్తున హాజరై మంగళహారతులతో, డప్పు వాయిద్యాలతో సంజయ్‌కు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే అభ్యర్థి సంజయ్ మాట్లాడుతూ గత తొమ్మిదన్నర ఏళ్ళల్లో ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు గ్రామాల్లో తాగు నీరు, సిసి రోడ్లు, క్రీడా మైదానాలు, స్మశాన వాటికలు, పెన్షన్లు, నిరంతర విద్యుత్, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, సిఎం సహాయనిధి, రైతు బంధు, రైతు భీమా, ఋణమాఫీ వంటి సంక్షేమ పథకాలు అమలు చేసిన గొప్ప నాయకుడని తెలిపారు. 60సం.లు రాష్టంలో ఉన్న కాంగ్రెస్ పాలనలో రైతులు పంట సాగుకు నీరు, కరెంట్ లేక పనికోసం వలసలు వెళ్ళిన రోజులున్నాయని, కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రధాన మంత్రి మోడీ విదేశాల్లో ఉన్న నల్లధనాన్ని మహిళలకు జనధన్ బ్యాంక్ ఖాతాల్లో వేస్తానని చెప్పి మోసం చేశారాన్నారు. గ్యాస్ సిలిండర్ ధరలు పెంచడం, నిరుద్యోగులకు ప్రతి ఏటా 2కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మభ్యపెట్టారాన్నారు. బిజెపి అభ్యర్థి ఎంపిగా గెలిచిన నాలుగున్నర సం.లలో ఒక్క సారి కూడ రానివాడు అసెంబ్లీ ఎన్నికల సమయంలో



వచ్చి గెలిపిస్తే అదిచేస్తా...ఇది చేస్తానని గొప్ప గొప్ప ప్రసంగాలు ఇస్తున్నారాని ఇట్టి మాయ మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. పది సం.లుగా సిఎం కెసిఆర్ అన్ని వర్గాల ప్రజల కోసం పలు సంక్షేమ పథకాలు అమలు చేశారాని ప్రతి పక్షాలు చేస్తున్న తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని ఆయా పార్టీల నాయకులకు అసెంబ్లీ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. నియోజకవర్గంలోని ప్రజలకు మరింత సేవ చేయడానికి అవకాశం కల్పించాలని కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. సర్పంచ్, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోస్టల్ బ్యాలెట్ ఫారాలను క్షుణ్ణంగా పరిశీలించాలి

**- జిల్లా ఎన్నికల అధికారి పమేలా సత్పతి**





**కరీంనగర్ ప్రభాతవార్త:** పోస్టల్ బ్యాలెట్ కోసం సమర్పించిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని జిల్లా ఎన్నికల అధికారి పమేలా సత్పతి అన్నారు. శుక్రారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన పోస్టల్ బ్యాలెట్ ఓటును పోలీస్ సిబ్బంది వినియోగిస్తున్న తీరును ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పోలింగ్ రోజున విధులలో ఉంటు ఓటు హక్కును వినియోగించుకోలేని దాదాపు 13 విభాగాలకు చెందిన వారికి 12డి ద్వారా పోస్టల్ బ్యాలేట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకునే వెసులు బాటును బాధ్యత ఎన్నికల సంఘం కల్పించిందని అన్నారు. కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలకు చెందిన పోలీస్ సిబ్బంది పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోగా, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. పోస్టల్ బ్యాలెట్ కోరకు సమర్పించిన ఫారాలను క్షుణ్ణంగా పరిశీలించాలని, డిక్లరేషన్ ఫారమ్‌లపై ఖచ్చితంగా గెజిటెడ్ అధికారి సంతకం ఉండేలా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ పవన్ కుమార్, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ నవీన్ కుమార్, సిపిఓ కొమరయ్య, కలెక్టరేట్ ఎఓ సుధాకర్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త

## డాక్టర్ కవ్వంపల్లి సమక్షంలో రెడ్డి సంఘం నాయకులు చేరిక



**మానకొండూర్, ప్రభాతవార్త :** మండల పరిధిలోని రంగపేట గ్రామానికి చెందిన రెడ్డి సంఘం అధ్యక్షుడు మర్రి రాజిరెడ్డితో పాటు పలువురు రెడ్డి సంఘం నాయకులు, యువకులు బిఆర్ఎస్ పార్టీని వీడి డిసిసి అధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సమక్షంలో పార్టీలో శుక్రారం చేరారు. పార్టీలో చేరిన వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి మాట్లాడుతూ కాంగ్రెస్ ఆరు గ్యారంటీ పథకాలకు, పల్లెల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఆకర్షితులై పలువురు పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని డాక్టర్ కవ్వంపల్లి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రవీంద్రచారి, జిల్లా నాయకులు రామిడి తిరుమల్‌రెడ్డి, ఉపసర్పంచ్ మల్లారెడ్డి, బక్కారెడ్డి, మారెళ్ల నాగిరెడ్డి, సంపత్‌రెడ్డి, దొండపాటి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలోనే ముస్లింల అభివృద్ధి

**- బీజేపీ, బీఆర్ఎస్ దొంగహామీలను నమ్మవద్దు**

**- డాక్టర్ కవ్వంపల్లిని అధిక మెజార్టీతో గెలిపించాలి**

**- ఆంధ్రప్రదేశ్ మాజీ వర్క్ బోర్డ్ చైర్మన్ కాజీపేట దర్గా చైర్మన్ కుస్రోపాషా**



**మానకొండూర్, ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ హయాంలోనే ముస్లింకు అభివృద్ధి చెందారని జరుగనున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించాలని రాష్ట్రంలోని ముస్లిం సోదరులకు ఆంధ్రప్రదేశ్ మాజీ వర్క్‌బోర్డ్ చైర్మన్, కాజీపేట దర్గా చైర్మన్ కుస్రోపాషా పిలుపునిచ్చారు. శుక్రవారం మానకొండూర్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాజీ వర్క్‌బోర్డు చైర్మన్ కుస్రోపాషా మాట్లాడుతూ కేంద్ర బీజేపీ పాలనలో ముస్లిం, దళితులకు రక్షణ లేకుండా పోయిందని ఆరోపించారు. బిఆర్ఎస్ 9ఏళ్ల పాలనలో ముస్లింల అభివృద్ధికి ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిందేమి లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారాంటీ పథకాలతో ముస్లిం అభివృద్ధి కోసం ప్రతిఏటా 1,29కోట్ల నిధులు కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మానకొండూర్ కేంద్రలో ఎమ్మెల్యే రసమయి షాదీఖాన్ నిర్మిస్తామని హామీ ఇచ్చి నిర్మాణం చేపట్టకుండా మోసం చేశారని ధ్వజమెత్తారు. కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఐదు గ్యారంటీ పథకాలు అమలవుతాయని, అందులో ముస్లింల అభివృద్ధి కోసం నిధులు కేటాయించారని తెలిపారు. బీజేపీ, బిఆర్ఎస్ రెండు పార్టీలు ముస్లింకు వ్యతిరేకమన్నారు. మానకొండూర్ నియోజకవర్గంలోని 8000మంది ముస్లింలు కాంగ్రెస్ పార్టీకే మద్ధతు తెలిపాలని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణను అధిక మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాడ్డాక కబ్రస్తాన్ కోసం ఐదు ఎకరాల భూమిని కేటాయించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం ముస్లింలకు వ్యతిరేకమన్నారు. మానకొండూర్ నియోజకవర్గంతో పాటు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకోసం ప్రతి ఒక్కరు కృషిచేయాలని కోరారు. ముందుగా మైనార్టీ నాయకులకు డాక్టర్ కవ్వంపల్లి పూలమాలలతో శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు రవీంద్రచారి, మానకొండూర్ మజీద్ కమిటీ అధ్యక్షుడు షిరావుద్దీన్, పాషా, సయ్యద్ ఖలీల్‌ఉద్దీన్, అప్సర్, జిల్లా కార్యదర్శి ఇర్ఫాన్, అక్రమ్, మండల కాంగ్రెస్ నాయకులు రామిడి తిరుమల్‌రెడ్డి, మర్రి రాజిరెడ్డి, బక్కారెడ్డి, మల్లారెడ్డి, కొండ్ర సురేష్, శ్రీనివాస్‌రెడ్డి, మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి ఖోఖో క్రీడలకు ఎంపికైన తేజస్ విద్యార్థులు




**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** కరీంనగర్‌లోని సెయింట్ జాన్స్ స్కూల్‌లో గురువారం జరిగిన అండర్ 19 జిల్లా స్థాయి ఖోఖో క్రీడలలో తేజస్ జూనియర్ కాలేజీకి చెందిన ఓ.రాజు, ఎస్.రిషిక్, పి.నందకిషోర్ అనే విద్యార్థులు విజయం సాధించి, రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. వీరిని తేజ్ విద్యాసంస్థల అధినేత సిహెచ్.సతీష్‌రావు అభినందించారు.

### గౌడ సంఘ ప్రతినిధుల

## ఆత్మీయ సభలో బీఆర్ఎస్‌కే మద్దతు వెల్లడి



**చిగురుమామిడి, ప్రభాతవార్త:** హుస్నాబాద్ నియోజకవర్గ పరిధిలోని ఏడు మండలాలకు చెందిన కొన్ని గౌడ సంఘాల నాయకులతో ఆత్మీయ సభా కార్యక్రమం చిగురుమామిడి మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం రోజున జరిగింది. ఇందులో హుస్నాబాద్, భీమదేవరపల్లి, ఎల్కతుర్తి, అక్కన్నపేట, సైదాపూర్, కోహెడ, చిగురుమామిడి మండలాల గౌడ సంఘ నాయకులు పాల్గొని మాట్లాడుతూ తాము బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఒడితెల సతీష్‌కుమార్‌కు మద్దతు ప్రకటిస్తున్నామని, ముచ్చటగా మూడవ సారి గెలుపునకు సహకరిస్తామన్నారు. గడిచిన పది సంవత్సరాల తెలంగాణ ప్రభుత్వ పాలనలో గీతకార్మికులకు ఎన్నో రకాల సంక్షేమ పథకాలతో బాటు ఆర్థిక భరోసా కల్పించి జీవనోపాధి మార్గాలను సూచించిన ఎమ్మెల్యే సతీష్‌కుమార్‌ను మరోసారి గెలిపించుకుంటామని శపథం చేశారు. ఇతర పార్టీల నాయకులు ఎన్ని కుల రాజకీయాలు చేసినా, ప్రలోభ పెట్టినా సహకరించేది లేదని, ఇన్ని రోజులు గౌడ కులస్థులు గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. రాజకీయ స్వార్థం కోసం కులాన్ని అడ్డం పెట్టుకొని కుల రాజకీయం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. మండల గౌడ సమాఖ్య అధ్యక్షులు చెప్యాల శ్రీనివాస్, ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్‌రెడ్డి, వంగ రవీందర్, శ్రీపతి రవీందర్, పూదరి రాజేశ్వరి, బొమ్మగాని శ్రీనివాస్, కోహెడ పర్శరాములు, బొమ్మగాని రాజేశం, అనగోని వీరన్న, చెప్యాల మమత, పాకాల శ్యాం సుందర్, తిరుపతి, రవీందర్, ఆకుల మొగిలి, బండారుపల్లి రాజు, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి చూడండి

**- కవ్వంపల్లి సత్యనారాయణ**

**- ఆయా గ్రామాల్లో జోరుగా ప్రచారాలు... కాంగ్రెస్‌లో చేరికలు**

**శంకరపట్నం, ప్రభాత వార్త:** ఒక్క అవకాశం ఇవ్వండి, నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శుక్రవారం మండలంలోని చింతకుంట, అంబాల్‌పూర్, మొలంగూర్ గ్రామాల్లో రోడ్ షో నిర్వహించారు. కవ్వంపల్లి సమక్షంలో వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ లో చేరి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కవ్వంపల్లి మాట్లాడుతూ..... ఎమ్మెల్యే రసమయి గత పది సంవత్సరాలలో ఎమ్మెల్యేగా ఉండి అవినీతి అక్రమాలకు పాల్పడుతూ నియోజకవర్గంలో ఏ మాత్రం అభివృద్ధి చేయలేదని ఎమ్మెల్యే గా గెలుపొంది ఆస్తులు కూడబెట్టి విలాసవంతమైన జీవితాన్ని అనుభవిస్తున్నాడని, ప్రజలకు ఏ మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేయడం జరుగుతుందన్నారు. ప్రతి నిరుపేద కుటుంబానికి ఇండ్లు మంజూరు చేస్తామని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు కట్టుబడి పనిచేస్తుందన్నారు. రాబోవు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని, తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మహాలక్ష్మి పథకంతో పాటు ప్రతి ఇంటికి 200 యూనిట్లు ఉచిత విద్యుత్, ప్రతి మహిళకు రూ. 2500 నగదు, రూ. 500 లకే గ్యాస్ అందిస్తామని తెలిపారు. రైతులకు 2 లక్షల రుణమాఫీ, రాష్ట్రంలోని ప్రజలందరికి ఆరోగ్య శ్రీ పథకం ద్వారా 10 లక్షల వైద్యం అందించడంతో పాటు విద్య, వైద్యానికి పెద్దపీట వేస్తామని తెలిపారు. ఇందిరమ్మ పథకం ద్వారా ఇల్లు లేని నిరుపేదలకు 5 లక్షలతో ఇళ్ళ నిర్మాణం చేపడతామని తెలిపారు. మహిళలకు ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణం, రైతు భరోసా పథకం ద్వారా రైతులకు, కౌలు రైతులకు ఎకరాకు 15వేలు, వ్యవసాయ కూలీలకు 12వేలు, వరి క్వింటాల్ కు 500 రూపాయలు బోనస్, యువ వికాస పథకం ద్వారా విద్యర్థులకు ఐదు లక్షల విద్య భరోసా రుణం, చేయూత పథకం ద్వారా



4000 పింఛన్ అందిస్తామని అన్నారు. ఈనెల 30న కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బసవయ్య, మైనార్టీ జేఏసి అధ్యక్షులు రహిముద్దీన్, బిసి అధ్యక్షులు నాంపల్లి తిరుపతి, ఎస్ఎస్‌సి అధ్యక్షులు చంద్రమౌళి, జిల్లా మహిళా అధ్యక్షురాలు ప్రసన్న రెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు పిన్ రెడ్డి పద్మ, నాయకులు ఎలుకపల్లి సంపత్, ఊకంటి మధుకర్, రాజ్ రెడ్డి, గట్టు తిరుపతి గౌడ్, సర్పంచులు, వార్డు సభ్యులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# నాటి ఉప ఎన్నికల మత్తు నుండి బయటపడని నేతలు.. ఓటర్లు..

**- హుజురాబాద్‌లో ఎదురుచూపులు..**
**- ఇక ఐదు రోజులే.. ఇచ్చిన..? పుచ్చుకున్న...?**

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

ప్రజాస్వామ్యంలో సాధారణ ఎన్నికలు అంటేనే ప్రజలు తమ తలరాతలను తామే రాసుకునే పవిత్రమైన రోజు దానికి భిన్నంగా రాజకీయ పార్టీల నేతలు ప్రజలను కులాల వారిగా.. మతాల వారిగా.. ప్రాంతాల వారిగా.. విభజిస్తూ ఎవరికి వారే ఆధిపత్యంతో అధికారమే లక్ష్యంగా దేనికైన ఒడగడుతున్నారు. రాష్ట్రంలో మరో 5రోజుల్లో జరుగనున్న సాధారణ ఎన్నికలలో 118 స్థానాలలో ఇప్పటికే దాదాపుగా ఎక్కువ శాతం నియోజకవర్గాలలో ఓటర్లు వారికి నచ్చిన పార్టీకి వారు మెచ్చిన నేతలకి ఓట్లు వేయడానికి డిసైడ్ అయిపోయారు. కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలో ఓటర్లు 80శాతానికి పైగా 5రోజులే సమయం ఉన్నప్పటికి ఇంకా పూర్తి స్థాయిలో ఏ రాజకీయ పార్టీకి ఓటు వేయాలో.. ఏ నచ్చిన వ్యక్తికి ఓటు వెయ్యాలో.. డిసైడ్ కాలేకపోతున్నారు. దానికి ప్రధాన కారణం 2021 ఆక్టోబర్ 30న జరిగిన మూడు మాసాల రాజకీయ రణరంగంలో ఆనాడు ఈ నియోజకవర్గ ప్రజలు ఎన్నికల చరిత్రలో.. చూడరాని వింతలు.. పడరాని పాట్లు, ఊహించని తాయి లాలు, వద్దన్న ఆనాడు.. ఇంటింటికి ధన ప్రవాహాలు..? ఆ ప్రవాహాలలో ఆనాడు నిండ తడిసిన నాయకులు, ఓటర్లు ఇంక ఆ మత్తునుండి ఈ నెల 30న జరుగుతున్న ఎన్నిక సమయం దగ్గర పడ్డ అందులో నుండి బయట పడలేకపోతున్నారు. ఎవరో వస్తారని...? ఏదో ఇస్తారని.. ఎక్కడో ఓటర్ల గుండెల్లో చిన్న ఆశలు ఇంక కొట్టుమిట్టాడుతూనే ఉన్నాయి. మరో మూడు రోజుల్లో ప్రచారాల హోరు ముగియనుండడంతో పోటీలో ఉన్న రాజకీయ పార్టీల నేతలు తమ ప్రత్యర్థుల అంచనాలను పరిగణలోకి తీసుకుంటూ కొన్ని మండలాలలో, కొన్ని గ్రామాలలో ఎక్కడ తమకు మైనస్‌గా ఉంది.. ఎక్కడ ప్లస్‌గా ఉంది.. అంచనాలు వేసుకుంటూ ప్రచారాలు ముగియడంతో ఎంతో కొంత ఓటర్లకు ఇస్తారన్న ప్రచారాలు జోరుగా కొనసాగుతున్నాయి. 2లక్షల పై చిలుకు ఓటర్లకు ఇవ్వడమనదే కష్టసాధ్యమైనది అయినప్పటికి ఎంతసేపు నియోజకవర్గంలోని కొంత శాతం ఓటర్లు ఉప ఎన్నికలలో అంతమొత్తంలో చేసిన రాజకీయ పార్టీల నేతలు ఇప్పుడు ఎంతో కొంత ఇవ్వకుండా పోతారా అన్న ఆశల పల్లకిలో విహరి స్తున్నారు. ఏదిఏమైనప్పటికి నియోజక ‘వర్గంలో ఉప ఎన్నికల నాటి సిత్రాలు ఓట్ల కోసం పునారావృతం అవుతాయని రాజకీయ విశ్లేషకులు అంచనాలు వేస్తున్నారు. ప్రచారాలు ముగియ దంతోనే ప్రలోభాలకు గురిచేస్తారని వాపోతు న్నారు. గ్రామాలలో ఇప్పటికే కొంత శాతం ఓటర్లు ఆయా పార్టీల ద్వితీయశ్రేణి నేతలను.. ఏం సంగతి..? ఏమైన ఉందా లేదా..? అంటూ నేతలను ఓటర్లు కుశలప్రశ్నలు అడుగుతున్నారు. మన ఓట్లయితే పైలంగ ఉంచండి.. నీకు ఏదో ఒకటి వత్తది.. మొత్తం ఓట్లు మనకే పడటట్లు చూడండి అంటూ ద్వితీయ శ్రేణి నేతలు ఓటర్ల నుండి భరోసా తీసుకుంటున్నారు. మూడు రోజులు గడిస్తే గానీ, ప్రజలకు పండ్లు అందుతాయో.. పైసలు అందుతాయో.. వేచి చూడాల్సిందే..



# మృతురాలి కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటాం

**కాంగ్రెస్ అభ్యర్థి ఒడితల ప్రణవ్‌బాబు**

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:



హుజురాబాద్ నియోజకవర్గంలోని వీణవంక మండల కేంద్రానికి చెందిన ఊడుత స్వరూప (40) గురువారం నాడు జమ్మికుంటలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో జరిగిన కాం గ్రెస్ విజయభేరి సభకు హాజరై తిరిగి వెళ్తున్న సమయంలో ప్రమాదవశాత్తు ట్రాక్టర్ పైనుండి పడి తీవ్ర గాయాలపాలై హన్మకొండలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. సంఘటన విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఒడితల ప్రణవ్‌బాబు హుటాహుటిన ఆసు పత్రికి చేరుకుని, మృతురాలి కుటుం బాన్ని పరామర్శించారు. స్వరూప కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటానని ప్రణవ్‌బాబు భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా జరిగిన సంఘటనపై ప్రణవ్‌బాబు మాట్లాడుతూ ప్రమాదం జరగడం దూరదృష్టకరమని, తన మనస్సును కలిచివేసిం దన్నారు. స్వరూప ఆత్మకు భగవంతుడు శాంతి చేకూర్చాలని ఆయన కోరారు. ఈ సంఘటనపై ప్రతిపక్ష రాజకీయ పార్టీల వారు తనపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని, ఓటమి భయంతోనే జరిగిన ప్రమాదాన్ని రాజకీయం చేస్తున్నారని, ఆయన ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మానవత్వంతో సానుభూతి తెలపాలే తప్ప దింపుడు కల్లెం ఆశలతో ప్రచార మాద్యమాల ద్వారా తనపై బురద చల్లుతున్నారని అన్నారు. ప్రమాదంలో మృతి చెందిన స్వరూప కుటుంబానికి ఆర్థికంగా సహాయం అందజేసారు. నియోజకవర్గంలోని ప్రజలందరు నా కుటుంబ సభ్యులేనని, ఏ కుటుంబానికి ఆపద వచ్చిన అండగా ఉంటానని, ప్రణవ్ భరోసా ఇచ్చారు. ఆయన వెంట సింగిల్ విండో అధ్యక్షుడు సుగుణాకర్‌రెడ్డితో పాటు పలువురు కాం గ్రెస్ నేతలు ఉన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కౌశిక్ రెడ్డిని గెలిపించాలని మున్సిపల్ చైర్మన్ ఇంటింటికి ప్రచారం.

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట పట్టణంలోని గుల్దార్ మజీద్ ముందు శుక్రవారం నమాజ్ అనంతరం సాధారణ ఎన్నికల ప్రచారంలో భాగంగా హుజురాబాద్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డికి మద్దతుగా మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు ముస్లిం సోదరులను కలిసి కౌశిక్ రెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సిఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి పథకాలను తెలియజేస్తూ పాడి కౌశిక్ రెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఎండి. ఖదీర్, అక్బర్, రుస్తుం, రషీద్, సలీం, అంకూస్, ముస్లీం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# కుర్మపల్లిలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నల్ల మనోహర్ రెడ్డి ప్రచారం

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి నియోజక వర్గం కుర్మపల్లి గ్రామంలో శుక్రవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా నల్ల ఫౌండేషన్ వ్యవస్థాపకులు, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నల్ల మనోహర్ రెడ్డి ఆయనకు గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. బాణ సంచాలు కాలుస్తూ, మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన పెద్దపల్లి నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని, రాష్ట్రంలో బిఆర్ఎస్ అధికారంలో ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు. 30న జరిగే ఎన్నికల్లో ప్రతీ ఒక్కరూ కారు గుర్తుపై ఓటు వేసి దాసరి మనోహర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, యువకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

హుజూరాబాద్ వార్త



# కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలతో ప్రణవ్ తల్లి పద్మశ్రీ ప్రచారం..

కమలాపూర్, ప్రభాత వార్త:



కమలాపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వొడితల ప్రణవ్ తల్లి పద్మశ్రీ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో ఆమె వెంట మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ఓటర్లకు ఆరు గ్యారంటీ మేనిఫెస్టో వివరించారు. మండల కేంద్రంలో గడపగడపకు వెళ్ళి చిన్న పెద్దలతో ఆప్యాయతగా పలకరిస్తూ తన కుమారుడు వొడితల ప్రణవ్ గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించమని ఓటర్లను వేడుకున్నారు. కాంగ్రెస్ పార్టీ గెలుపుతోనే పేద ప్రజల అభివృద్ధికి న్యాయం చేకూరుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. గడప గడపకు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో 6 గ్యారంటీలను ప్రతి ఒక్కరికి వివరించారు. కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి వచ్చాక తెలంగాణ రాష్ట్రంలో అన్ని రంగాలలో ప్రతి ఒక్కరికి న్యాయం చేకూరుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తౌటం రవీందర్, దేశిని ఐలయ్య, కంభంపాటి ప్రసాద్, వంశీ, రమేష్ గౌడ్, తరిగొప్పుల నరేష్, నాయకులు అధిక సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పేదల బతుకులు మారాలంటే కాంగ్రెస్ రావాలి

**- కాంగ్రెస్ పార్టీ నాయకులు అశోక్**

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:



పేదల బతుకులు మారాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మ్యాకమల్ల అశోక్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితల ప్రణవ్ ను గెలిపించాలని కోరుతూ జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలో శుక్రవారం జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మ్యాకమల్ల అశోక్ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలను ఇంటింటా పరిచయం చేస్తూ మన బ్రతుకులకు భరోసా కాంగ్రెస్ పార్టీ అని చేతి గుర్తుపై ఓటు వేసి మీ భవిష్యత్తును మార్చుకోవాలని కోరారు. నిరంకుశ, రాచరిక బిఆర్ఎస్ పాలనను అంతమొందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మడిపల్లి గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఫయాజ్, నాయకులు ఖలీం, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ అధికారంలో ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది

**- బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నల్ల మనోహర్ రెడ్డి**

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి నియోజక వర్గంలోని తుర్కలమద్దికుంట గ్రామంలో నల్ల ఫౌండేషన్ వ్యవస్థాపకులు, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నల్ల మనోహర్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా అక్కడకు శుక్రవారం వెళ్లగా గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ ఎస్ పార్టీ బలప రిచిన అభ్యర్థి దాసరి మనోహర్ రెడ్డిని అత్య ధిక మెజా రిటీతో గెలిపిం చాలని, రాష్ట్రంలో బిఆర్ఎస్ అధికా రంలో ఉంటేనే, కెసిఆర్ ముఖ్య మంత్రిగా కొనసాగి తేనే రాష్ట్రం అభి వృద్ధి చెందుతుందని అన్నారు. పార్టీ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు రైతు బంధు, రైతు బీమా, 24గంటల కరెంట్, కల్యాణ లక్ష్మి, పెన్షన్ లాంటి మరెన్నో పథకాలు ప్రతి పేద, ధనిక కుటుంబాలకు అండగా నిలుస్తున్నాయని, ఈ నెల 30వ తేదీన జరిగే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ కారు గుర్తుపై ఓటు వేసి దాసరి మనోహర్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, యువకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆది శ్రీనివాస్‌కే మా మద్ధతు

**- మాజీ సర్పంచ్‌ల సంక్షేమ సంఘం**

చందుర్తి, ప్రభాతవార్త.



వేములవాడ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆది శ్రీనివాస్‌కు తమ మద్దతు ప్రకటిస్తున్నట్లు మాజీ సర్పంచ్‌ల సంక్షేమ సంఘం నాయకులు తెలిపారు. శుక్రవారం చందుర్తి మండల కేంద్రంలో మాజీ సర్పంచ్‌లు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. వేములవాడ నియోజక వర్గ ఎమ్మెల్యేగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆది శ్రీనివాస్‌కు మాజీ సర్పంచ్‌లము పూర్తి మద్దతు తెలుపుతున్నట్లు మాజీ సర్పంచ్‌ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొడ్డు దేవయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభుత్వం తమ డిమాండ్స్‌ను పట్టించుకోవడం లేదని, మాజీ సర్పంచ్‌ల ఆవేదనను అర్థం చేసుకొని కాంగ్రెస్ పార్టీ తమ మేనిఫెస్టోలో పెన్షన్లు అందజేస్తామని తెలపడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరెడ్డి మల్లారెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి సంపునూరి మల్లేశం గౌడ్, రాష్ట్ర కార్యదర్శి బుర్ర మల్లేశం గౌడ్, జిల్లా కార్యదర్శి ఎరెల్లి నారాయణ, దొంతి మల్లారెడ్డి, చంటి దేవదాసు, ఇందూరి దేవదాసు, బొడిగ వరయ్య, మర్రి మల్లేశం తదితరులున్నారు.

# ఓటర్ల వివరాలు సేకరిస్తున్న పార్టీలు

**- డబ్బుల పంపిణీకి రంగం సిద్ధం**

చందుర్తి, ప్రభాతవార్త.

ఎన్నికలకు సమయం దగ్గర పడుతున్న నేపథ్యంలో గ్రామాల్లోని డబ్బులు పంచేందుకు వివరాలను ఆయా పార్టీల నాయకులు సిద్ధం చేస్తున్నారు. వేములవాడ నియోజక వర్గంలో ప్రధాన పార్టీ అభ్యర్థుల మధ్య పోటీ తీవ్రంగా ఉండడంతో గెలుపు కోసం తీవ్రంగా కృషి చేస్తున్నారు. మాస్ ఓట్లను రాబట్టేందుకు ఆయా గ్రామాల్లోని పార్టీ నాయకులు బూత్‌ల వారీగా వివరాలు సేకరిస్తున్నారు. గెలుపు కోసం అభ్యర్థులు ఒక్కొక్క ఓటుకు రూపాయలు 3వేలు పంచేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు పార్టీ కార్యకర్తల ద్వారా తెలిసింది. పార్టీకి అనుకూలంగా ఉన్న పరిమితి ఓట్లకు డబ్బులు పంచేందుకు ఏర్పాటు చేసుకున్నారు. పోలింగ్ ఒక రోజు ముందు నేరుగా ఓటర్ ఇంటికి వెళ్లి స్థానిక నాయకులు డబ్బులు పంచేందుకు ప్రణాళిక సిద్ధం చేశారు.

# విద్యార్థినీలకు రాష్ట్ర స్థాయి పురస్కారం

పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లి శ్రీ సత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో సెప్టెంబర్ 15న ప్రతి విద్యార్థి తమ వంతు బాధ్యతతో ఒక చెట్టు నాటి భూతలమును కాపాడవలెను అనే అంశంపై నిర్వహించిన రాష్ట్ర స్థాయి వ్యాస రచన పోటీలలో గాయత్రి డిగ్రీ, పిజి కళ్యాశాల విద్యార్థినీలు బయోటెక్ తృతీయ సంవత్సరం విద్యార్థిని కూన పల్లవి రాష్ట్ర స్థాయిలో ద్వితీయ స్థానం, జిల్లా స్థాయిలో మొదటి స్థానం, బికాం తృతీయ సంవత్సరం విద్యార్థిని తరుణ్ణుం ఖాతున్ జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానంను కైవసం చేసుకున్నారు. వీరికి సత్యసాయి సేవా సమితి జిల్లా అధ్యక్షులు బి.వెంకటస్వామి, జిల్లా బాల వికాస్ కో ఆర్డినేటర్ బీమవరపు జ్యోతి, జిల్లా సేవా దళ్ కో ఆర్డినేటర్ వై.హన్మంత రావు బహుమతులు ప్రదానం చేశారు. వీరిని కళాశాల అధినేత అల్లెంకి శ్రీనివాస్, ప్రిన్సిపాల్ జె.రవీందర్, లెక్చరర్స్ అభినందించారు.



# కాంగ్రెస్ ఓటేస్తే నట్టేట మునిగినట్టే

**- పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి**

కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త :





కాంగ్రెస్ పార్టీకి నట్టేట మునిగినట్టేనని ఎమ్మెల్యే అన్నారు. కాల్వశ్రీరాంపూర్, కూనారం, గంగారం గ్రామాలలో శుక్రవారం ఇంటింటా ప్రచారంలో అనంతరం ఆయన మాట్లాడుతూ 45 అధికారంలో ఉన్న కాంగ్రెస్ అవినీతి అక్రమాలు తప్ప ప్రజా సంక్షేమం కోసం రైతుల సంక్షేమం కోసం ఎలాంటి పథకాలను అమలు చేయలేదని విమర్శించారు. కొట్లాడి సాధించిన తెలంగాణ కోసం టిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో సంక్షమ పథకాలను అమలు చేస్తూ దేశానికే ఆదర్శంగా నిలుస్తుంది అన్నారు. రైతుబంధు రైతు బీమా ,కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్, బాసర పెన్షన్లు 400 కి గ్యాస్ సిలిండర్లు, రేషన్ షాపుల్లో సన్న బియ్యం రైతుబంధు 16 వేలకు పెంపులాంటి ఎన్నో సంక్షేమ పథకాలను అమలుచేస్తున్న టిఆర్ఎస్‌కు ఓట్లు వేద్దామా అవినీతి అక్రమాలతో కూడిన కాంగ్రెస్‌కు ఓటు వేద్దామా మీరే ఆలోచించుకోవాలని కోరారు. దాసరికి మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికారు. అనంతరం వివిధ పార్టీల కార్యకర్తలు టిఆర్ఎస్ పార్టీలోకి కండువా కప్పి వారిని సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నూనేటి సంతపోయాదవ్, జెడ్పీటిసి వంగల తిరుపతిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ పురుషోత్తం, సత్యనారాయణరెడ్డి, కొనుకటి మల్లారెడ్డి, కదురు మానస సతీష్, మండల అధ్యక్షుడు గొడుగు రాజకొమురయ్య, ఎంపీటీసీ సుముఖం నిర్మల మల్లారెడ్డి, ఉపసర్పంచ్ తిరుపతి, వార్డు సభ్యులు ఇనిగాల పుష్పలత, ఆవుల తిరుపతి, చంద్రయ్యతో పాటు పలువురు పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త



## బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని ప్రచారం

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని పలు వార్డుల్లో పెద్దపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమతా రెడ్డి శుక్రవారం పట్టణంలోని స్థానిక పలు కాలనీలో ఇంటింటికి తిరిగి బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పెద్దపల్లి నియోజక వర్గం గతంలో కంటే ఎంతో అభివృద్ధి చెందిందని, దాసరి మనోహర్ రెడ్డి చొరవతో పెద్దపల్లిలోని అన్ని మండలాలు సిసి రోడ్లు, డ్రైనేజీలు పలు అభివృద్ధి పనులు ఎన్నో చేసిన ఘనత ఎమ్మెల్యే దాసరికే దక్కిందని అన్నారు. కెసిఆర్ ప్రభుత్వంలోని అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందారని, అందరికీ అన్ని సంక్షేమ పథకాలు అదాయని, ఎంతో మంది కుటుంబాలకు లబ్ధి చేకూరిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ మున్సిపల్ పలువురు ప్రజాప్రతినిధులు, కౌన్సెలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గోదావరిఖనిలో నిరుద్యోగులు వినూత్నమైన ప్రచారం

గోదావరిఖని, ప్రభాతవార్త.



గోదావరిఖనిలో నిరుద్యోగులు కాంగ్రెస్ తరుపున వినూత్నమైన ప్రచారం చేశారు. తెలంగాణ వచ్చి 10 సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటి వరకు ఒక్క నోటిఫికేషన్ కూడా విడుదల చేయలేదని, టిఆర్ఎస్ పార్టీకి గానీ, అలాగే గోదావరిఖనిలో ఆర్‌ఎఫ్‌సిఎల్‌లో 8 నుండి 11లక్షల వరకు ఉద్యోగాలు అమ్ముకున్న కోరుకంటి చందర్‌కు కానీ ఓటు వేయకుండా, గెలిచిన సంవత్సరంలో రెండు లక్షల ఉద్యోగాలు ప్రకటించేందుకు కృషి చేస్తానన్న కాంగ్రెస్ అభ్యర్థి రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్‌కు ఓటు వేసి దీవించాలని స్థానిక లక్ష్మీనగర్‌లో శుక్రవారం కాళ్లు మొక్కుతూ విద్యార్థి నాయకుడు దాసరి విజయ్ ప్రజలను ఓటు అభ్యర్థించారు. కార్యక్రమంలో కాల్వ లింగస్వామి, మహంకాళిస్వామి, తిప్పారపు శ్రీనివాస్, దీటి బాలరాజు, ఎండి.ముస్తాఫా, గట్ల రమేష్, సాంబమూర్తి, జున్ను మహేష్, కాసు మహేష్, సోమేష్, బొంతల లచ్చన్న, ఎన్ఎస్‌యుఐ దారవేణి ప్రశాంత్ తదితరులున్నారు.

## దాసరి గెలుపు కోసం ఇంటింటా ప్రచారం

ఎలిగేడు, ప్రభాతవార్త :



పెద్దపల్లి టిఆర్ఎస్ అభ్యర్థి సిట్టింగ్ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని శుక్రవారం ఎలిగేడు మండలం ధూళికట్ట గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే చేసే సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరించి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి మారం కొమురయ్యయాదవ్, బత్తిని శ్రీనివాస్‌గౌడ్, గీత, మహేందర్, ఇరుగురాల ప్రశాంత్, రాజు, మల్లేశంతో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాల్లో సూక్ష్మ పరిశీలకుల విధులు కీలకం

నిర్మల్ కలెక్టరేట్,ప్రభాతవార్త :






జిల్లాలో పోలింగ్ రోజు మైక్రో అబ్జర్వర్లు విధులపట్ల నిబద్ధతతో పనిచేయాలని జిల్లా సాధారణ పరిశీలకులు రవిరంజన్ కుమార్ విక్రమ్, కె.గోపాలకృష్ణలు అన్నారు. శుక్రవారం ఐడిఓసి సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన మైక్రో అబ్జర్వర్లు పోలింగ్ రోజున చేపట్టే విధివిధానాల శిక్షణా కార్య క్రమంలో సాధారణ పరిశీలకులు పాల్గొని మాట్లాడుతూ నిర్మల్, ముధోల్, ఖానాపూర్ నియోజకవర్గాలలోని నమ స్యాత్మక పోలింగ్‌కేంద్రాల్లో సూక్ష్మ పరిశీలకులు విధులు కీలకమని అన్నారు. తప్పక చెక్‌లిస్టు ప్రకారం విధులు నిర్వహించాలని సూచించారు. మైక్రో అబ్జర్వర్లు పోలింగ్ రోజున పోలింగ్ బూత్‌లో జరిగే పోలింగ్ ప్రక్రియను పరిశీలన చేయడానికి నియమించడం జరుగుతుందని, బూత్‌లో ప్రతీ అంశాన్ని పరిశీలన చేయాలని తెలిపారు. మైక్రో అబ్జర్వర్లుఈనెల 29న డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో హాజరుకావాలని పోలింగ్‌రోజున ఉదయం 5.30కి మాక్ పోలింగ్ నిర్వహణ మాక్‌పోలింగ్ 50 ఓట్లు వేశారా లేదా పరిశీలన చేయాలని సూచించారు. పిఓ ఒక్కరికి సెల్‌ఫోన్‌అనుమతి ఉన్నదని తెలిపారు. పిఓ డైరీలో అన్ని సంఘటనలు ఎప్పటికప్పుడు నమోదుచేసే విధానాన్ని పరిశీలన చేయాలని, ఎంతమంది పోలింగ్‌ఏజెంట్లు హాజరైనది లేనిది తప్పక చూడాలని అన్నారు. ఈవీఎంలు సరిగా అనుసంధానం చేసిఇ మాక్‌పోలింగ్‌తర్వాత క్లియర్ బటన్ నొక్కరాలేదా పరిశీలించాలని సూచించారు. ఈవీఎంలు ప్రొపెసర్‌గా సీల్‌చేయడాన్ని పరిశీలించాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో అన్నిసౌకర్యాలు పరిశీలన చేయాలని సూచించారు. మైక్రో అబ్జర్వర్లు పోలింగ్ ముగిసిన అనతరం సాధారణ పరిశీలకులు రిపోర్టులు సబ్మిట్ చేయాలని తెలిపారు. పోలింగ్‌స్టేషన్‌లో ప్రశాంతంగా నిబద్ధతతో పనిచేయాలని అన్నారు. పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పోలింగ్ రోజు విధి విధానాలు, ఈవీఎం అనుసంధానం, పనిచేయు విధానం గురించి మాస్టర్‌ట్రైనర్ వివరించారు. ఈ సమావేశంలో డిఈవో రవీందర్, మాస్టర్‌ట్రైనర్ లక్ష్మణ్, శిక్షన మైక్రో అబ్జర్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల సందర్భంగా డ్రై డే ఖచ్చితంగా అమలు చేయాలి

-జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా పాలనాధికారి బదావత్ సంతోష్

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త




సాధారణ ఎన్నికలు-2023 సందర్భంగా జిల్లాలోని 002-చెన్నూర్(ఎస్‌సి), 003-బెల్లంపల్లి(ఎస్‌సి)., 004-మంచిర్యాల నియోజకవర్గాలలో జరుగనున్న ఎన్నికల నేపథ్యంలో భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు డ్రై డే ఖచ్చితంగా అమలు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా పాలనాధికారి బదావత్ సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 28వ తేదీ సాయంత్రం 4గం॥ల నుండి 30వ తేదీన కౌటింగ్, ఒక వేళ రీ-పోల్ ఉన్నట్లయితే ఆయా రోజులలో మద్యం అమ్మకాలు నిషేధించడం జరిగిందని తెలిపారు. దుకాణాలు, హోటళ్లు, ఇతర విక్రయ ప్రాంతాలలో మద్యం విక్రయాలు జరుగకుండా సంబంధిత ఆబ్కారి, మద్య నిషేధ శాఖ, సంబంధితశాఖ అధికారులు నిఘా నిర్వహిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు.

### -30వ తేదీ పోలింగ్ డే సందర్భంగా సెలవు

శాసనసభ నియోజకవర్గ ఎన్నికలలో భాగంగా భారత ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం ఈ నెల 30వ తేదీన జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలకు సెలవు ప్రకటించడం జరిగింది.జిల్లాలో ఎన్నికలు జరుగునున్న 002- చెన్నూర్(ఎస్‌సి).,, 003-బెల్లంపల్లి(ఎస్‌సి)., 004మంచిర్యాల నియోజకవర్గాల పరిధిలోని కార్యాలయాలు, విద్యాసంస్థలకు ఈ నెల 30న సెలవు దినంగా ప్రకటించడం జరిగిందని, అదే విధంగా పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసిన కార్యాలయాలు, కళాశాలలు విద్యా సంస్థలకు ఈ నెల 29,30 తేదీలలో సెలవు ప్రకటించడం జరిగిందని తెలిపారు. అర్హత గల ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం జరిగిందని తెలిపారు.

# ఒక్కసారి నమ్మితే మోసపోయి గోసపడుతాం

**బిఆర్ఎస్ అభ్యర్థి మంత్రి కొప్పుల ఈశ్వర్**

వెల్గటూర్,ప్రభాతవార్త :

ఎన్నికల సమయంలో కల్లబొల్లి మాయమాటలు చెప్పే కాంగ్రెసోళ్లను నమ్మి ఓటేస్తే మోసపోయి ఐదు సంవత్సరాలు గోసపడుతాం అని ధర్మపురి నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి,మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు.జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం మొక్కట్రావుపేట, ముత్తూనూర్, రాంనూర్, చెగ్యాం, తాళ్లకొత్తపేట, గ్రామాల్లో శుక్రవారం ప్రజా ఆశీర్వాద యాత్రలో భాగంగా ఇంటింటా ప్రచారం నిర్వహించి ఓట్లను అభ్యర్థించారు.ఎన్నికల ప్రచారానికి వచ్చిన మంత్రి కొప్పుల ఈశ్వర్ గ్రామాల్లో అడుగడుగునా జానినీరంజనం,మహిళలు బతుకమ్మలతో ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం హాయంలో రైతులకు సరిపడా కరెంటు లేక పొలాల కాడ కావాలి ఉండి,కరెంటు షాక్‌తో రైతులు అర్థాంతరంగా చనిపోయిన పరిస్థితులు ఉండేవన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయినా తర్వాత 9 ఏండ్ల కాలంలో కరెంటు కోసం రైతుల ఎదురుచూపులు లేకుండా 24 గంటల ఉచిత కరెంటు ఇచ్చే రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం తప్పు దేశంలో ఏ రాష్ట్రం లేదన్నారు.రైతుల తరపున ప్రభుత్వం సంవత్సరానికి 11 వేల రూపాయలను చెల్లించి రైతులకు ఉచిత కరెంటు అందించిన ఘనత సిఎం కెసిఆర్‌దే అన్నారు.ప్రాజెక్టుల వల్ల ఉచిత కరెంటు వల్ల పాడ పంటలతో రాష్ట్రం సస్య శామలంగా మారిం దన్నారు. ఒకప్పుడు చాలిచాలని వడ్లు పండేవని,తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 3 కోట్ల 20 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం పండి దేశానికే అన్నంపెట్టె అన్నపూర్ణగా ఎదిగిం దన్నారు.కాంగ్రెస్ హాయంలో భూమిశిస్తూ,నీటి తిరువా వన్ను ఉండే దాని,ఇప్పుడు సిఎం కెసిఆర్ పన్నులు రద్దుచేసి రైతులకు సరిపడా ఎరువులు,రైతు సంక్షేమానికి రైతుబంధు,రైతుభీమా,అద్భుతమైన పథకాలు చేపట్టారని గుర్తు చేశారు.పదేళ్ల ముందు ఉన్న కాంగ్రెస్ ఎందుకు అభివృద్ధి చేయలేదని అన్నారు.కాంగ్రెస్ పాలనలో 10 వేల ఉద్యోగాలు వస్తే 9 ఏండ్ల బిఆర్ఎస్ పాలనలో 2.22 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు,18 లక్షల ప్రయివేటు ఉద్యోగాలు భర్తీ చేశామన్నారు.మొక్కట్రావుపేట ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ ద్వారా 14 కోట్ల 63 లక్షలు రూపాయలు అందజేసినట్లు చెప్పారు. ఉండేద,చెగ్యాం,మొక్కట్రావుపేట,రాంనూర్,ముత్తూనూర్ గ్రామాలకు చెందిన 18 సంవత్సరాలు నిండిన 446 యువకులకు 2 లక్షల చొప్పున ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి ఇప్పించామని,పెండింగ్‌లో ఉన్న 76 చెక్కులు,ఎస్సీలు సాగుచేసుకుంటున్న భూమి పట్టాలు ఎన్నికల అయిపోయిన తర్వాత



పంపిణీ చేస్తానని హామీ ఇచ్చారు.అనంతరం పాషిగాం,పడకల్ గ్రామాలకు చెందిన దాదాపు రెండు వందల మంది కాంగ్రెస్‌పార్టీ నుండి మంత్రి కొప్పుల ఈశ్వర్ సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు.ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి బి.సుధారాణిరామస్వామి,వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పత్తిపాక వెంకటేశ్,సర్పంచ్లు ఆగండ్ల తిరుపతి,అనుమల తిరుపతి,రామిళ్ల లావణ్య-సనీల్,దావ్యనపల్లి లక్ష్మి-ఎల్లయ్య,ఎంపిటిసి మూగల రాజేశ్వరి-సత్యం,నాయకులు గండ్ర రంగారావు,సుధీర్‌రావు,నర్సింగరావు,విఘవర్ధన్‌రావు,రామ్మహన్‌రావు,చల్లూరి రామచంద్రగౌడ్, జూపాక కుమార్,కుస మధు,తరాల రమేష్,బిడారి తిరుపతి,తిరుమల చారి,మోకనపెల్లి రాజమ్మ, సింధూజ రెడ్డి,గొల్ల మల్లమ్మ,కుశనపెల్లి రాజేష్,రవి,కండ్ల శేఖర్,కొప్పుల ప్రసాద్,కొప్పుల సురేష్,మాజీ సర్పంచ్ సంఘ జయ రమేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మాక్ అసెంబ్లీ

గంభీరావుపేట, ప్రభాతవార్త:




గంభీరావుపేట మండల కేంద్రంలోని ఆక్స్‌ఫర్డ్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో శుక్రవారం మాక్ అసెంబ్లీ కార్యక్రమం నిర్వహించారు. ఎన్నికలు ఏలా నిర్వహిస్తారనే అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. నామినేషన్, విత్‌డ్రాల్స్ పోలింగ్ తదుపరి ఫలితాలపై మాక్ అసెంబ్లీ ఎన్నికల ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎన్నికల అధికారులు, అభ్యర్థులుగా విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థుల మాక్ అసెంబ్లీ నిర్వహణలో పాఠశాల ప్రిన్సిపాల్ సంతోష్‌రెడ్డి, ఉపాధ్యాయులు చేపూరి కిషన్, దేవరాజు, తదితరులు పర్యవేక్షించారు.

## మండల పీఆర్‌టీయూ ఉపాధ్యాయ సంఘ అధ్యక్షుడిగా లింగారెడ్డి

చిగురుమామిడి, ప్రభాతవార్త

మండల కేంద్రంలో శుక్రవారం రోజున జరిగిన పీఆర్‌టీయూ అత్యవసర సమావేశంలో చిగురుమామిడి మండల పీఆర్‌టీయూ ఉపాధ్యాయ సంఘ నూతన అధ్యక్షుడిగా ఇనుకొండ లింగారెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల నిర్వాహకులు తెలిపారు. గతంలో మండల శాఖ అధ్యక్షుడిగా పనిచేసిన దొమ్మాట కృష్ణారెడ్డి ప్రమోషన్ ద్వారా వేరే మండలంనకు బదిలీపై వెళ్లడం వలన వీరి స్థానంలో లింగారెడ్డిని ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ముసుకు తిరుపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శి మర్రి జైపాల్‌రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు దుబ్బాకర బాల్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పన్యాల రాజేశ్వర్‌రెడ్డి, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు లింగారెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించినందుకు నా యొక్క శక్తి మేరకు ఉపాధ్యాయులకు అందు బాటులో ఉండి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానన్నారు.



## మహాలక్ష్మి ఆలయంలో కుంకుమార్చనలు

నార్కట్‌పల్లి, నవంబర్ 24 ప్రభాతవార్త

మండలంలోని కక్కిరేణి - మాంద్ర శివారులో అత్యంత అరుదుగా కనిపించే ఇటీవలి నూతనంగా నిర్మించబడిన శ్రీ మహాలక్ష్మి దేవాలయంలో కార్తీక మాసం క్షీరాబ్ది ద్వాదశి సందర్భాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఆలయ చైర్మన్ ఉండ్ర లింగారెడ్డి భాగ్యమ్మ దంపతుల ఆధ్వర్యంలో సామూహిక కుంకుమార్చన కార్యక్రమాన్ని అర్చకుల పర్యవేక్షణలో అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.అమ్మవారి సన్నిధిలో నిత్యం నిర్వహించే కుంకుమార్చన కార్యక్రమంలో పాల్గొని ఆమె కృపకు పాత్రులు కావాలని చైర్మన్ తంపతులు కోరారు.

# అభివృద్ధి అంటేనే బిఆర్ఎస్ పార్టీ



-- గెలిపించండి కొలనూర్ ను మండలాన్ని చేపిస్తా.... ఎమ్మెల్యే దాసరి

ఓదెల, ప్రభాత వార్త:

రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతిపక్షాలకు మూడోసారి భంగ పాటేనని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం ఓదెల మండలంలోని కొలనూర్, ఓదెల గ్రామాలలో ఎమ్మెల్యే దాసరి కి గ్రామ గ్రామాన మహిళలు మంగళహారతులతో నాయకులు, పూలమాలలు వేసి ఘనంగా స్వాగతం పలికారు. గ్రామాలలో గడప గడపకు వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అదే విధంగా నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. అనంతరం ఎమ్మెల్యే దాసరి మాట్లాడుతూ...... కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఏం చేశారని ప్రజలు మరోసారి నమ్మి ఓట్లు వేస్తారన్నారు. మూడోసారి సిఎంగా కేసీఆర్ ప్రమాణీ స్వీకారం చేయడం ఖాయమని, పెద్దపల్లిలో సైతం గులాబీ జెండా ఎగురుతుందన్నారు. 36 కోట్లతో పెద్దపల్లి నుండి ఓదెల వరకు డబుల్ రోడ్డు మంజూరు చేసామని, కోటి 56 లక్షలతో ప్రజల సౌకర్యం కొరకు హాస్పటల్ నిర్మాణం చేశామని, కొలనూర్ గ్రామంలో వివిధ సంఘాల కమ్యూనిటి భవనాలకు నిధులు మంజూరు చేశామని, గ్రామాలలో మరింత అభివృద్ధి పనులు చేస్తామన్నారు. సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే తెలంగాణ నంబర్ వన్ స్థానంలో ఉందని, ప్రపంచంలో ఎక్కడ కూడా కేసీఆర్ అందిస్తున్న పథకాలు లేవన్నారు. రైతులకు 24 గంటల కరెంటు, రైతు భీమా, రైతు బంధు మొదలగు పథకాలతో పాటు ఒక లక్ష వరకు రైతు రుణమాఫీ, రెండువేల పింఛన్, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ గ్రామాలలో వాడవాడలా సిసి రోడ్లతో పాటు అనేక అభివృద్ధి పనులు చేసి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేయడమే కాకుండా మిషన్ భగీరథ పథకాలు ప్రవేశపెట్టి త్రాగునీరు, కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించి రైతులకు సాగునీరు అందిస్తున్న ఘనత కేసీఆర్ ప్రభుత్వానికి దక్కిందని, నూతన మేనిఫెస్టో విడుదల చేయడంతో అన్ని వర్గాల ప్రజల నుండి స్పందన వస్తోందని అన్నారు. రైతుల కోసం ఎకరానికి రూ. 16వేల రైతుబంధు, రూ. 400లకే గ్యాస్ సిలిండర్, మహిళలకు సౌభాగ్య లక్ష్మి పథకంతో 3వేల రూపాయలను ఇవ్వనుందని, ప్రతి కుటుంబానికి రూ. 5 లక్షల కుటుంబ భీమా పథకాన్ని, వికలాంగులకు రూ. 4వేల నుండి 6వేల పింఛన్ పెంచడం జరిగిందన్నారు. అలాగే కొలనూర్ గ్రామాన్ని మండల కేంద్రాన్ని చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. అనంతరం రజక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మధులయ్యతో పాటు వివిధ పార్టీల నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షులు సి. సత్యనారాయణ రెడ్డి, ఎంపిపి కునారపు రేణుకాదేవి, జడ్పిటిసి గంట రాములు, మండల పార్టీ అధ్యక్షులు మార్కెట్ వైస్ చైర్మన్ ఐరెడ్డి వెంకట్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ ఆళ్ళ శ్రీనివాస్ రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు ఆళ్ళ రాజిరెడ్డి, ఆకుల మహేందర్ మండల పార్టీ ఉపాధ్యక్షులు డాక్టర్ సతీష్, మాజీ ఎంపిటిసి ఐరెడ్డి రేణుక వెంకట్ రెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్ మద్దెల కమల నర్సయ్య, సర్పంచ్ గుండేటి మధు యాదవ్, ఆర్‌బిఎస్ జిల్లా డైరెక్టర్ బుచ్చిరెడ్డి, పోలోజు రమేష్, బోడకుంట నరేష్, మండల యూత్ అధ్యక్షులు మ్యాదగోని శ్రీకాంత్ గౌడ్, ఏఎంసి డైరెక్టర్ బుద్దె కుమార్, ఆలయ కమిటీ డైరెక్టర్లు చింతం వెంకటస్వామి, చింతం మొగిళి, ఉప సర్పంచ్ తీర్థాల కుమార్, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు బోడకుంటి మహేందర్, ఆళ్ళ శ్రీనివాస్ రెడ్డి, బండారి ఐలయ్య, నూతి శంకర్, రాచర్ల కుమార్, సర్పంచులు, ఎంపిటిసిలు, భారత రాష్ట్ర సమితి ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమంలో సింగరేణి కార్మికులదే కీలకపాత్ర

బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే కార్మికుల సంక్షేమానికి పెద్దపీట

పాదయాత్రను ప్రారంభించిన మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ

రామగిరి-(ప్రభాతవార్త)

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం జరిగిన తొలి మలి దశ ఉద్యమాల్లో సింగరేణి కార్మికులు కీలకపాత్ర పోషించారని, వారి ఉద్యమస్ఫూర్తి మరువలేనిదని మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ అన్నారు. సింగరేణి సంస్థలో కారుణ్య నియామకాలతో ఉద్యోగాలు పొందిన యువకులు హర్షం వ్యక్తం చేస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ గెలుపు కోసం సెంటినరికాలని లోని కోదండరామాలయం నుండి మంథని లోని గౌతమేశ్వరస్వామి ఆలయం వరకు చేపట్టిన పాదయాత్రను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోనే మంథని నియోజకవర్గానికి ఒక ప్రత్యేకత ఉందని, ఇక్కడ సిరులు పండించే సింగరేణి సంస్థ ఉందని అన్నారు. సింగరేణి బిడ్డలు సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ నాయకత్వంలో కార్మికుల సంక్షేమానికి పెద్దపీట వేయడం జరిగిందన్నారు. అనేక ఏండ్లుగా ఎదురు చూస్తున్న కారుణ్య నియామకాలు బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే సాధ్యమయ్యాయని అన్నారు. తమ భవిష్యత్ కు బంగారు బాటలు వేసిన బీఆర్ఎస్ ప్రభుత్వానికి అండగా నిలిచి ఇక్కడి అభ్యర్థి పుట్ట మధూకర్ ను ఎమ్మెల్యేగా గెలిపించుకుని ముఖ్యమంత్రి కేసీఆర్ కు కానుకగా ఇవ్వాలనే మంచి ఆలోచనతో యువకులు ముందుకు రావడం అభినందనీయమన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ ఎమ్మెల్యేగా అసెంబ్లీలో సింగరేణి కార్మికుల గురించి మాట్లాడే అవకాశం ఉంటుందని, ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి సమస్యలు తీసుకెళ్ళేచ్చని ఆమె అభిప్రాయం వ్యక్తం చేశారు. మంథని ఎమ్మెల్యేగా పుట్ట మధూకర్ గెలుపుకోసం పని చేస్తామంటూ పాదయాత్ర చేపట్టి ఈ ప్రాంత ప్రజల్లో చైతన్యం తీసుకురావడం అభినందనీయమని ఆమె అన్నారు.



# జిల్లా కేంద్రంలో ఫ్లాగ్ మార్చ్

సిరిసిల్ల టౌన్,(ప్రభాతవార్త) :

శాంతియుత వాతావరణంలో ఎన్నికలను నిర్వహించడానికి జిల్లా కేంద్రంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగిందని పట్టణ సిఐ ఉపేందర్ అన్నారు. శుక్రవారం శాంతినగర్, శ్రీనగర్ కాలని, జ్యోతి నగర్, చంద్రంపేట, పోచమ్మ వాడ, రగుడు వరకు బిఎస్ఎఫ్ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఎస్పి అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు పట్టణంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగిందని అన్నారు. ప్రశాంత వాతావరణంలో, పారదర్శక, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు ప్రజలందరికి పోలీసులు ఎల్లవేళలా తోడుంటారని ధైర్యాన్ని కల్పించడానికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా ధైర్యంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని ప్రజలకు సూచించారు. ఎన్నికలను శాంతియుత వాతావరణంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించడమే లక్ష్యంగా ఫ్లాగ్ మార్చ్‌లు అన్ని ప్రాంతల్లో నిర్వహించడం జరుగుతుందని ఎన్నికల సమయంలో కేంద్ర బలగాలు కీలకపాత్రను పోషిస్తామని ప్రతి క్రిటికల్ పోలింగ్ కేంద్రాల నందు సాయిద బలగాలతో కూడిన బిఎస్ఎఫ్ సిబ్బంది విధులను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ ఫ్లాగ్ మార్చ్‌లో బిఎస్ఎఫ్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



వేములవాడ వార్త

# బిజెపి పట్టణ యువ మోర్చా అధ్యక్షుడిగా వంగ అనిల్ కుమార్

సిరిసిల్ల టౌన్,(ప్రభాతవార్త) :

సిరిసిల్ల పట్టణ యువ మోర్చా అధ్యక్షుడిగా వంగ అనిల్ కుమార్‌ను నియమిస్తున్నట్లు జిల్లా అధ్యక్షుడు రాజి రెడ్డి ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ పట్టణ యువ మోర్చా అధ్యక్షుడిగా నియమకానికి సహకరించిన జిల్లా అధ్యక్షుడు రాజిరెడ్డి, పార్లమెంట్ సభ్యుడు బండి సంజయ్, జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, పట్టణ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్ కి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తానాన్ని అన్నారు.

# భాస్కర్‌రావును గెలిపించాలని సతీమణి ప్రచారం

మిర్యాలగూడ, నవంబర్ 24 ప్రభాతవార్త

మిర్యాలగూడ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావును గెలిపించాలని అయన సతీమణి నల్లమోతు జయ ఎన్నికల ప్రచారం చేశారు. శుక్రవారం పట్టణంలోని హౌసింగ్‌బోర్డుకాలనీ, సీతారాంపురం తదితర ప్రాంతాల్లో బిఆర్ఎస్ ఎన్నికల ప్రచారం జరిగింది. తొలుత శ్రీవెంకటేశ్వం స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అయా ప్రాంతాల్లో ఇంటింటికి వెళ్లి ఓటర్లను అభ్యర్థించి కరపత్రాలను పంపిణీ చేశారు. కారు గుర్తుకు ఓటేసి భాస్కర్‌రావును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ మగ్దూంపాషా, కౌన్సిలర్లు మలగం రమేష్, చీదెళ్ల సత్యవేణివెంకటేశ్వర్లు, మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రార్ధనా స్థలాల అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు

-నల్లమోతు చైతన్య, సిద్ధార్థ

మిర్యాలగూడ, నవంబర్ 24 ప్రభాతవార్త

ముస్లీం మైనార్టీల ప్రార్ధనా స్థలాల అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయించడంతో పాటు ప్రతి ఏడాది రంజాన్ కానుకలు అందిస్తున్న బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావును ఈ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అయన తనయులు నల్లమోతు చైతన్య, నల్లమోతు సిద్దార్థలు కోరారు. శుక్రవారం పట్టణంలోని మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్‌తో కలిసి పలు మసీదుల్లో ముస్లీం మైనార్టీలను కలుసుకొని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక అభివృద్ధిలో భాగంగా పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా ముస్లీంలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడంతో పాటు నిరుపేదలకు దుస్తులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. పట్టణంలో రూ.35.10లక్షలతో ఈద్గాలు, మసీదులు, ఖబరస్తాన్ ప్రహరీల మరమ్మతులు చేపట్టడం జరిగిందని వివరించారు.

# విద్యార్థులకు శాస్త్రీయ పరిజ్ఞానంపై అవగాహన కల్పించాలి

తుంగపాడ్(మిర్యాలగూడరూరల్), నవంబర్ 24 ప్రభాతవార్త

మూఢనమ్మకాలను నిర్మూలించడంలో డార్విన్ జీవపరిణామం సిద్ధాంతం కీలకంగా పనిచేస్తుందని తెలంగాణ ఉద్యమకారులు కస్తూరి ప్రభాకర్ అన్నారు. మిర్యాలగూడ మండలం తుంగపాడ్ ఆదర్శపాఠశాలలో జనవిజ్ఞానవేదిక అధ్వర్యంలో డార్విన్‌జీవన పరిమాణ దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు శాస్త్రీయ పరిజ్ఞానంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ జీవం పుట్టుక ఏవిధంగా అవిర్భవించిందో జీవ పరిణామ సిద్ధాంతం తెలియజేస్తుందని, కొంత మంది కొన్ని అభూత కల్పనలను సృష్టించి మూఢ విశ్వాసాలను పెంపొందిస్తున్నారన్నారు. అనంతరం జనవిజ్ఞానవేదిక నాయకులు కొండల్‌రెడ్డి మ్యాజిక్ ప్రదర్శన ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞానవేదిక రాష్ట్ర ప్రధానకార్యదర్శి కందుకూరి సుదర్శన్, పాఠశాల ఇంచార్జి సృజన, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**ANNEXURE 43**
**(CHAPTER 3, PARA 3.8)**
**FORMATS C-1 TO C-3**

**Format C-1**
(For candidate to publish in newspapers, TV)

Declaration about Criminal Cases

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and Address of candidate : Kokkirala Premsagar Rao,
H.No. 4-26/1, Janmabhoomi Nagar, Mancherial,
District: Mancherial,
Telangana-504208

Name of Political Party : Indian National Congress
(Independent candidates should write " Independent" here)

Name of Election : Legislative Assembly ( Telangana State)

*Name of Constituency : 004-Mancherial Assembly Constituency

I **Kokkirala Premsagar Rao,** a candidate for the above-mentioned election, declare for public information the following details about my criminal antecedents:

| Sl. No | Pending criminal cases | | | Details about cases of conviction for criminal offences | |
|---|---|---|---|---|---|
| | Name of Court | Case No. and Status of case | Section(s) of Acts concerned and brief description of offence(s) | Name of Court & date(s) of order(s) | Description of offence(s) & punishment imposed |
| 1 | The Judicial First-Class Magistrate at Utnoor, Adilabad District. | Cr. No 249/17 Pending | 147,448,427,120-B, 188 IPC | No | No |
| 2 | The Judicial First-Class Magistrate at Utnoor, Adilabad District | Cr. No 250/17 Pending | 457,380,307,120-B, 188 IPC | No | No |
| 3 | The Judicial First-Class Magistrate at Utnoor, Adilabad District. | Cr. No 251/17 Pending | 457,380,435,120-B, 188 IPC | No | No |
| 4 | The Judicial First-Class Magistrate at Utnoor, Adilabad District. | Cr. No 252/17 Pending | 457,380,427,120- B, 188 IPC | No | No |
| 5 | The Judicial First Class Magistrate at Utnoor, Adilabad District | Cr. No 253/17 Pending | 395,398,120-B,188 IPC | No | No |
| 6 | The Judicial First-Class Magistrate at Utnoor, Adilabad District. | Cr. No 254/17 Pending | 447,427,120-B,188 IPC | No | No |
| 7 | The Judicial First-Class Magistrate at Utnoor, Adilabad District | Cr. No 255/17 Pending | 447,427,120-B,188 IPC | No | No |
| 8 | The Judicial First-Class Magistrate at Utnoor, Adilabad District. | Cr. No 256/17 Pending | 395,398,120-B,188 IPC | No | No |
| 9 | The Judicial First-Class Magistrate at Utnoor, Adilabad District | Cr. No 257/17 Pending | 395,398,120-B,188 IPC | No | No |
| 10 | The Judicial First-Class Magistrate at Utnoor, Adilabad District | Cr. No 258/17 Pending | 448,427,120-B,188 IPC | No | No |
| 11 | The Judicial First-Class Magistrate at Utnoor, Adilabad District | Cr. No 259/17 Pending | 427,120-B,188 IPC | No | No |
| 12 | The Judicial First-Class Magistrate at Utnoor, Adilabad District | Cr. No 260/17 Pending | 395,398,427,188, 120-B IPC | No | No |
| 13 | The Judicial First-Class Magistrate at Utnoor, Adilabad District. | Cr. No 261/17 Pending | 395,398,188,120-B IPC | No | No |
| 14 | The Judicial First-Class Magistrate at Utnoor, Adilabad District | Cr. No 262/17 Pending | 447,427,307, 120-B,188 IPC | No | No |
| 15 | The Judicial First-Class Magistrate at Utnoor, Adilabad District. | Cr. No 263/17 Pending | 395,398,427, 120-B, 188 IPC | No | No |
| 16 | The Judicial First-Class Magistrate at Utnoor, Adilabad District | Cr. No 264/17 Pending | 395,398,427, 120-B,188 IPC | No | No |
| 17 | The Judicial First-Class Magistrate at Utnoor, Adilabad District | Cr. No 265/17 Pending | 447,448,307,427, 120-B, 188 IPC | No | No |
| 18 | The Judicial First-Class Magistrate at Utnoor, Adilabad District | Cr. No 266/17 Pending | 447,448,120-B,188 IPC | No | No |
| 19 | The Judicial First-Class Magistrate at Utnoor, Adilabad District. | Cr. No 267/17 Pending | 395,398,427, 120-B,188 IPC | No | No |
| 20 | The Judicial First-Class Magistrate at Utnoor, Adilabad District | Cr. No 268/17 Pending | 447,427,435, 120-B, 188 IPC | No | No |
| 21 | The Judicial First-Class Magistrate at Utnoor, Adilabad District | Cr. No 269/17 Pending | 147,148,120-B, 427, 395,436 R/w S.149 IPC | No | No |
| 22 | The Judicial First-Class Magistrate at Utnoor, Adilabad District | Cr. No 270/17 Pending | 147,148,120-B,427, R/w S.149 IPC | No | No |
| 23 | The Judicial First-Class Magistrate at Utnoor, Adilabad District. | Cr. No 272/17 Pending | 147,148,120-B, 427,188, R/w S.149 IPC | No | No |
| 24 | The Judicial First-Class Magistrate Pending at Utnoor, Adilabad District. | Cr. No 275/17 Pending | 147,148,120-B, 427,188,435 IPC | No | No |
| 25 | The Judicial First-Class Magistrate at Utnoor, Adilabad District | Cr. No 276/17 Pending | 147,148,307,120-B, 188 R/w S.149 IPC | No | No |
| 26 | P.S Mancherial | 472/2018 Pending | u/s 188 IPC | No | No |
| 27 | P.S Mancherial | 506/2018 Pending Admission on 20-12-2019 fine amount Rs.900/- vide STC 24/2019 | u/s 341,290, r/w 34 188 IPC | No | No |
| 28 | P.S Mancherial | 528/2018 Pending PT vide CC No.910/19 | 188, 171 (B), (E) IPC & Sec 34 (a) TS Excise Act. | No | No |
| 29 | P.S Mancherial | 78/2022 Pending PT vide CC No.910/19 | 143,448,427,506, 109, 290 r/w 149 IPC | No | No |
| 30 | P.S. Naspur | 219/2018 Pending PT vide CC No.136/19 | u/s 188 IPC | No | No |
| 31 | P.S. Luxettipet | 180/2018 Pending PT vide STC No.878/18 | u/s 188 IPC | No | No |
| 32 | P.S. Hajipur | 156/2018 Pending PT vide STC No.884/18 | u/s 188 IPC | No | No |
| 33 | XI Addl Chief Metropolitan Magistrate, Secunderabad, Hyderabad | CC No.200829 of 2015 Pending | U/s 138 of NI Act | No | No |
| 34 | XI Addl Chief Metropolitan Magistrate, Secunderabad, Hyderabad | CC No.20846 of 2015 Pending | U/s 138 of NI Act | No | No |
| 35 | VI Metropolitan Magistrate, Nampally, Hyderabad | CC No.3614 of 2022 Pending | U/s 138 of NI Act | No | No |
| 36 | VI Metropolitan Magistrate, Nampally, Hyderabad | CC No.3602 of 2022 Pending | U/s 138 of NI Act | No | No |
| 37 | VI Metropolitan Magistrate, Nampally, Hyderabad | CC No.5109 of 2022 Pending | U/s 138 of NI Act | No | No |
| 38 | VI Metropolitan Magistrate, Nampally, Hyderabad | CC No.5107 of 2022 Pending | U/s 138 of NI Act | No | No |
| 39 | VI Metropolitan Magistrate, Nampally, Hyderabad | CC No.6494 of 2022 Pending | U/s 138 of NI Act | No | No |
| 40 | VI Metropolitan Magistrate, Nampally, Hyderabad | STC No. 3579 of 2023 Pending | U/s 138 of NI Act | No | No |

*In the case of election to council of states or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

Note:

1. Details should be given separately for each case in separate rows.
2. The matter in newspapers should be in font size of at least 12.

# బిసీ బిడ్డగా ఎదిగితే నన్ను అంతం చేయాలని చూస్తున్నారు

## ప్రజలు ఆలోచనతో ఓట్లు వేయకపోతే ప్రమాదం పొంచి ఉంది..బిఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధు



మంథని - ప్రభాతవార్త

మంథని నియోజకవర్గంలో బిసి బిడ్డగా తాను రాజకీయంగా ఎదిగితే కాంగ్రెస్ పార్టీవారు నన్ను అంతం చేయటానికి చూస్తున్నారని ప్రజలు అసెంబ్లీ ఎన్నికల్లో ఆలోచించి ఓట్లు వేయకపోతే ప్రమాదం పొంచి ఉంటుందని బిఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధు అన్నారు. శుక్రవారం మంథని నియోజకవర్గంలోని రామగిరి మండలంలోని రామయ్యపల్లి, ఆదివారంపేట, రాజాపూర్ గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర ్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో ప్రజల కష్టాలను అవసరాలను తీర్చలేదని బిఆర్ఎస్ పార్ట ీ అధికారంలోకి వచ్చిన తరువాత అభివృద్ధి పనులు జరిగాయన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి మ్యానిఫెస్టోను ప్రజలు చెపుతున్నాడని తాను నియోజకవర్గానికి ఏంచేస్తాడో చెప్పటం లేదన్నారు. సామాన్య కుటుంబంలో పుట్టిన తాను రాజకీయంగా పైకి వస్తే ప్రజలనుండి నన్ను దూరం చేయటానికి చూస్తున్నారని ఆయన అన్నారు. తనపైన వచి ్చన ఆరోపణలు ఒక్కటికూడ నిరూపణ కాలేదన్నారు. తాను ఎమ్మెల్యేగా ఓడిపోయినను ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాన న్నారు. గ్రామాలు ప్రగతి పథంలో ముందుకు వెళ్లాలని తాను పదవులు ఇస్తే దానిద్వార కోట్లు సంపాదించుకుని ఎని ్నకల సమయంలో పార్టీలు మారుతున్నారని ఆయన అన్నారు. ఎంపిపి పదవికాపాడుకోవటానికి తాను ఎంపిటిసిలతో మాట్లాడి ఒప్పిస్తే నేడు తనపైన మాట్లాడుతున్నారన్నారను. సమయంలో పార్టీలు మారుతున్నారని ఆయన అన్నారు. ఒక సారి కాంగ్రెస్ పార్టీ మాటలు నమ్మి 5సంవత్సరాలు అభివృద్ధికి దూరమైనామన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం సిఎం కెసిఆర్ నాయకత్వంలో మహాముత్తారం మండలాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేశామన్నా గతంలోని ప్రభుత్వాలు మారుమూల గ్రామాల అభివృద్ధిని మరిచిపోయిందన్నారు. తాను నాలుగేళ్లలో చేసిన అభివృద్ధి పనులను ప్రజలు గుర్తు చేసుకోవాలన్నారు. ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే ఏం చేయని వ్యక్తి మళ్లీ ఓట్ల సమయంలో అబద్దాలతో ముందుకు వస్తున్నాడని ఆయన అన్నారు. 2014లో తనను ఆశీర్వదించి ఎమ్మెల్యేగా ఎను ్నకుంటే మంథని ప్రాంతాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేశానని మళ్లీ తనకు ఎమ్మెల్యేగా అవకాశం కల్పించాలని ఆయన కోరారు. .తాను ఎమ్మెల్యేగా ఉన్న నాలుగు సంవత్సరాలు చేసిన అభివృద్ధి సేవా కార్యక్రమాలు మీముందు ఉన్నాయని వాటిని చూసి ఓట్లు వేయాలన్నారు.నియోజకవర్గంలో బిసిలను ఎస్సీలను కా ం గ్రెస్ నాయకులు రాజకీయంగా ఎదగనీయలేదన్నారు. కాంగ్రెస్ పార్టీకి అడ్డుఉన్న వారిపైన కుట్రలకు తెరలేపుతున్నారని ఆయన అన్నారు. బిఆర్ఎస్ పార్టీ ప్రకటించిన మ్యానిఫెస్ట ోను అధికారంలోకి రాగానే అమలు చేస్తూ తాను స్వంతగా కొని ్న సేవాకార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. కాటారం మండల కేంద్రంగా ఏడాదికొకసారి పేదింటి ఆడబిడ్డలకు సామూహిక వివాహాలు చేయించటంతో పాటు హైదరాబాద్‌లో ఉన్నత చదువులు చదువుకునే వారికి ఉచిత హస్టల్ వసతి ఏర్పాటు చేస్తామని తెలిపారు. మంథని ప్రజలు ఎమ్మెల్యేగా గెలిపిస్తే ప్రజల అవసరాలు తీర్చే ఏ ఒక్క అభివృద్ధి పనులు చేయలేదన్నారు. కాంగ్రెస్ పాలన వస్తే అభివృద్ధి వెనక్కిపోతుందన్నారు. ప్రజలు మళ్లీ కరెంటు కష్టాలను చూడాల్సి వస్తుందన్నారు. రైతులకు 3గంటల విద్యుత్ అందిస్తుందన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రకటించిన వెయ్యి కోట్ల నిధులతో మంథని నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి పథంలోకి తీసుకెలుతామన్నారు. తాను ఇచ్చిన మాటలకు కట్టుబడి పనిచేస్తానని రానున్న ఎన్నికల్లో ప్రజలు ఆలోచించి ఓట్లు వేయాలన్నారు. కెసిఆర్ ముఖ్యమ ంత్రి మూడోసారి ప్రమాణస్వీకారం చేస్తారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ప్రజాప్రతినిదులు,నాయకులు పాల్గొన్నారు.

# మంథని వార్త

# కాంగ్రెస్ పార్టీలో చేరిన సింగిల్‌విండో డైరక్టర్ సముద్రాల వాణి



మంథని - ప్రభాతవార్త

మంథని డివిజన్ ముత్తారం సింగిల్‌విండో డైరక్టర్ సముద్రాల వాణి రమేష్ శుక్రవారం కాం గ్రెస్ అభ్యర్థి ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మంథని పట్టణంలోని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు నివాసంలో ఆమెకు కాంగ్రెస్‌పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త కృషిచేయాలని ప్రతి ఇంటికి ఆరు గ్యారెంటీ పథకాలను తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో మంథని మున్సిపల్ కౌన్సిలర్ పెండ్రు రమ సురేష్‌రెడ్డి, ఎంపిపి కొండ శంకర్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# మంథని ప్రజలు బిఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మదును ఆదరించండి

## 11 వ వార్డులో ఇంటింటి ప్రచారం

## మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ



మంథని - ప్రభాతవార్త

మంథని పట్టణ ప్రజల కోసం నిరంతరం తపించే బిఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధును అసెంబ్లీ ఎన్నికల్లో ఆదరించి ఓట్లు వేయాలని మంథనిన ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసమే మా జీవితాలను అంకితం చేశామని మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ అన్నారు. శుక్రవారం మంథని మున్సిపల్ పరిధిలోని 11వ వార్డుపరిధిలోని మర్రివాడ, మార్కెట్ ఏరియా, గాంధీచౌక్, సత్యసాయి నగర్‌లో ఆమె స్థానిక వార్డు కౌన్సిలర్ వికె రవితో కలసి ఇంటింటికి ప్రచారం నిర్వహిస్తూ బిఆర్ఎస్ మ్యానిఫెస్టోను అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాము మంథని సర్పంచ్‌గా మున్సిపల్ చైర్‌పర్సన్‌గా పట్టణాన్ని ఎంతో అభివృద్ధి చేశాని ఈ అభివృద్ధి వెనుక జడ్పీచైర్మన్ పుట్ట మదు సహాకారం ఎంతో ఉందన్నారు. మంథని ఎమ్మెల్యేగా ఉన్న నాలుగు సంవత్ ్సరాల్లో పుట్ట మదు చేసిన అభివృద్ధి పనులను ప్రజలు చూడాలన్నారు. 40ఏండ్లు కాని అబివృద్ధి కేవలం నాలుగు సంత్సరాల్లో జరిగిందన్నారు. రాష్ట్రానికి కెసిఆర్, మంథని పుట్ట మధు భరోసా అని ఓట్లు వేసే ముందు ప్రజలు ఆరోలించాలని ఆమె అన్నారు. మంథని ప్రాంతానికి పుట్ట లింగమ్మ ట్రస్టు ద్వార చేసిన సేవలను ఆమె గుర్తు చేశారు. అదేవిధంగా మంథని పట్టణాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేయటానికి ఆనాడు ఎమ్మెల్యేగా, నేడు జడ్పీ చైర్మన్‌గా ఉన్న పుట్ట మధు ఎంతో సహకరించారని ఆమె అన్నారు. ఎన్నికలు రాగానే కాంగ్రెస్ నాయకులు గ్రామాల్లోకి వచ్చి ఓట్లు అడుగుతున్నారని అలాంటి వారికి తగిన విధంగా గుణపాఠం చెప్పాలన్నారు. ఓట్ల కోసం గ్యారెంటీ లేని పథకాలను ప్రజలకు చెపుతున్నారని కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేస్తే కర్నాటక తరహాలో గోసపడుతామన్నారు. గతంలో ఓట్లు వేసి గెలిపించిన ఎమ్మెల్యే ఏం అభివృద్ధి చేశాడో ప్రజలు వివరించాలన్నారు. మంథని పట్టణం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అభివృద్ధి చెందినదా లేకా పుట్ట మధు ఆధ్వర్యంలో ఆభివృద్ధి చెందినదో ప్రజలు గ్రహించాలన్నారు. మన భవిష్యత్తు కోసం మన బిడ్డల భవిష్యత్తు కోసం బిఆర్ఎస్ పార్టీకి ఓట్లు వేసి పుట్ట మధును గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్, పట్టణ అధ్యక్షుడు బత్తుల సత్యనారాయణ, మహిళా అధ్యక్షురాలు బుద్దార్థి రాణి, పట్టణ ప్రచారకమిటి అధ్యక్షుడు ఎంఎస్ రెడ్డి, కౌన్సిలర్లు గరెప్రల్లి సత్యనారాయణ, కాయిత సమ్మయ్య, నక్క నాగేం ద్ర శంకర్, కుర్ర లింగయ్య,లక్ష్మినారాయణస్వామి దేవాలం చైర్మన్ ఓల్లాల అశోక్, డైరక్టర్ లావణ్యతో పాటు బిఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# బహుజనులందరూ కాంగ్రెస్ అభ్యర్థి శ్రీదర్‌బాబుకు అండగా ఉండాలి

## రాజగృహా అంటే ప్రజలకు ఉపయోగపడాలి

## ఎంపిపి కొండ శంకర్



మంథని - ప్రభాతవార్త

మంథని నియోజకవర్గంలోని బహుజనులందరు నిరంతరం బహుజనుల అభ్యున్నతి కోసం పరితపించే కాం గ్రెస్ అభ్యర్థి శ్రీదర్‌బాబుకు అండగా ఉండి అసెంబ్లీ ఎన్నికల్లో గెలిపించుకోవాలని అదేవిధంగా అంబేడకర్ నిర్మించిన రాజగృహా లాగా మంథనిలోని రాజగృహా స్వంతానికి వాడుకోకుండా ప్రజలు ఉపయోగపడేవిధంగా ఉండాలని మంథని ఎంపిపి కొండ శంకర్ అన్నారు. శుక్రవారం మంథని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మంథని నియోజకవర్గంలోని అన్ని మండలాల బహుజనులు ఏకమై అసెంబ్లీ ఎన్నికల్లో శ్రీదర్‌బాబును ఎమ్మెల్యేగా ఎను ్నకునే విధంగా ఆశీర్వదించాలన్నారు. తాము మహారాష్ట్రలోని ముంబాయి ప్రాంతంలో మంథని వాసులను కలుసుకుని అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలుపాలని కోరామని వారు కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలుపటంతో పాటు మంథని ఇ వచ్చి ప్రచారం చేస్తామని చెప్పారని ఆయన అన్నారు. అదేవిధంగా భారత రాజ్యాంగ నిర్మత అంబేడ్కరర్ నివసించిన రాజగృహాన్ని సందర్శించటం జరిగిందని రాజగృహాన్ని సందర్శించటం గొప్ప అనుభూతి దొరికిందన్నారు. అక్కడ రాజగృహం ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. మంథనిలో నిర్మించిన రాజగృహం వారి స్వంతకుటుంబానికి మాత్రమే ఉపయోగపడుతుందని ప్రజలకు ఉపయోగ పడటం లేదన్నారు. మంథనిలో బహుజన వాదం ఎత్తుకున్న నాయకుడు బహుజనుల కోసం పనిచేయకపోవటంతో ఆవర్గానికి చెందిన నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని ఆయన అన్నారు. ఇప్పటికైన బహుజనులు మేలుకొని అసెంబ ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపి శ్రీధర్‌బాబును గెలిపించుకోవాలని వారు కోరారు. ఈ సమావేశంలో మండల వైస్‌ఎంపిపి స్వరూప్‌రెడ్డి, మాజీమార్కెట్ కమిటీ చైర్మన్ ఆజీంఖాన్, నాయకులు మూల పురుషోత్తంరెడ్డి, పర్ష శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# కమాన్‌పూర్‌లో కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారం

కమాన్‌పూర్ - ప్రభాతవార్త

కమాన్‌పూర్ మండలం కేంద్రంలోని ఇస్లాంనగర్‌లో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ అభ్యర్థి శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు నిర వ్హించిన ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాల గురించి అవగాహన కలి ్పంచారు. కాం గ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వందరోజుల్లో గ్యారెంటీ పథకాలు అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు వైనాల రాజు, సింగిల్‌విండో చైర్మన్ ఇనగంటి భాస్కర్‌రావుతో పాటు పలువురు పాల్గొన్నారు.



# సిద్దిపల్లిలో ఉచిత వైద్య శిబిరం

మంథని - ప్రభాతవార్త

కమాన్‌పూర్ మండలంలోని సిద్దిపల్లి గ్రామంలో ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత వైద్యశిబిరాన్నిన నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో 30సంవత్సరాలు దాటిన వారికి బిపి, షుగర్, ఇతర వైద్య పరీక్షలు నిర్వహించారు. వారికి కావల్సిన మందులను ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ పురుషోత్తం, ఎఎన్ఎం ఆశా వర్కర్లు, మెడికల్ సిబ్బంది, పంచాయితీ కార్యదర్శి ఉన్నారు.



# పకడ్బందీగా ఈవిఎంల కమిషనింగ్ ప్రక్రియ చేపట్టాలి






**- రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

**సిరిసిల్ల బ్యూరో, నవంబర్ 24, ప్రభాతవార్త :** ఈ నెల 30న జరుగనున్న ఎన్నికల కోసం ఈవిఎంల కమిషనింగ్ ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అనురాగ్ జయంతి తెలిపారు. శుక్రవారం సిరిసిల్ల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రెండో రోజు ఈవిఎంల కమిషనింగ్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు కమిషనింగ్ ప్రక్రియను ఎలాంటి పొరపాట్లు లేకుండ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ప్రక్రియ నిర్వహించాలని అధికారులు, సిబ్బందికి సూచనలు చేశారు. కలెక్టర్ వెంట సిరిసిల్ల, వేములవాడ రిటర్నింగ్ అధికారులు ఆనంద్ కుమార్, మదుసూదన్లు ఉన్నారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సిరిసిల్ల, వేములవాడ తహసీల్దార్ కార్యాలయాలలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెలిసిటేషన్ సెంటర్ను పరిశీలించారు. పోస్టల్ బ్యాలెట్ కోసం ఇది వరకే దరఖాస్తు చేసుకున్న ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బంది అందరు ఓటు హక్కు వినియోగించుకునేలా చూడాలని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సజావుగా జరిగేందుకు జిల్లా కలెక్టర్ సిబ్బందికి పలు సూచనలు చేశారు.

## ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

**- కేంద్ర ఎన్నికల పరిశీలకులు బసవరాజేంద్ర**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ఈనెల 30న జరుగనున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కేంద్ర ఎన్నికల పరిశీలకులు బసవ రాజేంద్ర సూచించారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని అతిథి గృహంలో కేంద్ర ఎన్నికల పరిశీలకులు బసవ రాజేంద్రను తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్కుమార్ ఆధ్వర్యంలో సీనియర్ సిటిజన్స్ ప్రతినిధులు కలిసి పుష్పగుచ్ఛం అందించి వృద్ధులు,దివ్యాంగులకు హోమ్ ఓటింగ్ సౌకర్య కల్పనకు కృతజ్ఞతలు తెలిపారు.సీనియర్ సిటిజెన్లకు,దివ్యాంగులకు ప్రత్యేక క్యూ సౌకర్యం కల్పించాలని కోరారు.ఈ సందర్భంగా కేంద్ర ఎన్నికల పరిశీలకులు మాట్లాడుతూ జిల్లాలో 80 ఏళ్లపై బడిన వృద్ధులు,40 శాతం కన్నా ఎక్కువ వైకల్యం ఉన్న దివ్యాంగులు ఎన్నికల కమీషన్ కల్పించిన హోమ్ ఓటింగ్ సౌకర్యాన్ని వినియోగించుకోవడాన్ని అభినందించారు.పోలింగ్ రోజున సైతం వృద్దులు, దివ్యాంగులు నేరుగా వోటింగ్ సౌకర్యం పొందవచ్చుని,అలాగే జిల్లా సీనియర్ సిటిజన్స్ ప్రతినిధులు జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా సూచనల మేరకు ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించు కోవాలని, హోమ్ ఓటింగ్పై అవగాహన కల్పించడంపై అసోసియేషన్ అధ్యక్షులు హరి అశోక్కుమార్, వారి సంఘు ప్రతినిదులను అభినందించారు. ఈ కార్యక్రమంలో లైజన్ అధికారి,ఎండి వకీల్,సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్కుమార్,కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,ఉపాధ్యక్షుడు ఎండి యాకూబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి పి.అశోక్రావు,సయ్యద్ యూసుఫ్, ఎండి ఎక్బాల్, బొల్లం విజయ్,ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



## అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేస్తా

**- జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** అవకాశం ఇవ్వండి ఇంకా అభివృద్ధి చేస్తానని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు.సారంగాపూర్ మండలం అర్పపల్లి గ్రామ అధ్యక్షులు అజారొద్దిన్,ఉపాధ్యక్షులు శరీఫ్,సలహాదారు గౌస్ మియా,50 మంది మైనార్టీ నాయకులు బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరగా కండువా కప్పి ఆహ్వానించిన జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో సారంగాపూర్ వైస్ ఎంపిపి సురేందర్,జగిత్యాల ఎఎంసి వైస్ చైర్మన్ ఆసిఫ్ నాయకులు వసీం,తదితరులు ఉన్నారు.సంగంపెల్లి గ్రామంలో జగిత్యాల రూరల్ మండలం సంగంపల్లి గ్రామానికి చెందిన యాదవ సంఘం అధ్యక్షులు మల్లేశం ఉపాధ్యాక్షులు బైరి గంగయ్య,25 మంది యువకులు బిఆర్ఎస్పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై చేరగా కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే సంజయ్కుమార్.ఈ కార్యక్రమంలో జగిత్యాల మండల పార్టీ కోశాధికారి షేర్ల మహేష్,గ్రామ శాఖ అధ్యక్షులు బైరి మహేష్,నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## క్రిటికల్ పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి

మొదటి పేజీ తరువాయి..





**సిరిసిల్ల టౌన్,ప్రభాతవార్త:** శాసనసభ ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్వేచ్ఛాయుత వాతవరణంలో ఎన్నికలు జరిగేలా పోలీస్ శాఖ పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరిగిందని జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ అన్నారు. శుక్రవారం పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని సుభాష్ నగర్, శివనగర్, వెంకంపెట్, పెద్దూర్, అంబేద్కర్నగర్, గోపాల్నగర్,గాంధినగర్, ఉన్న క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ రాబోయే శాసనసభ ఎన్నికల సందర్భంగా క్రిటికల్ పోలింగ్ కేంద్రాల పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సాధించడం జరిగిందని ఎవరైన చట్ట విరుద్ధంగా ప్రవర్తించిన,గొడవలు సృష్టించడానికి చూసిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరిగుతుందని అన్నారు. గ్రామంలో ప్రజలంత ఎలాంటి గొడవలు సృష్టించాలని చూసిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని అన్నారు. స్వేచ్ఛ యువత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిఎస్పి ఉదయ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మోడల్, మహిళా పోలింగ్ కేంద్రాలను
# అందంగా తీర్చిదిద్దాలి

**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి**





**కరీంనగర్ ప్రభాతవార్త:** పోలింగ్ రోజున మహిళా, మోడల్ పోలింగ్ కేంద్రాలను అందంగా తీర్చిదిద్దాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో డిఆర్డిఓ, డిడబ్ల్యూఓ, ఎంపీడీఓలతో పోలింగ్ కేంద్రాలలో కల్పించాల్సిన సౌకర్యాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మొదటిసారి ఓటును వినియోగించుకోవడానికి పోలింగ్ కేంద్రానికి వచ్చే యువత కొరకు ఓటు ప్రాధాన్యాన్ని తెలిపే వాల్ రైటింగ్, చిత్రాలను ఏర్పాటు చేయాలని, పోలింగ్ కేంద్రాలలో వివిధ పార్టీలకు చెందిన రంగులు, నమూనాలు లేకుండా జాగ్రత్తపడాలని సూచించారు. జిల్లాలో ఏర్పాటు చేసిన మహిళ, మోడల్ పోలింగ్ కేంద్రాలను మామిడి తోరణాలు, పూలతో అలంకరించాలని, ముగ్గులను వేయించాలని, ముఖ్యంగా మహిళా సాధికారత, గృహహింస చట్టాలు, విద్యకు సంబంధించిన పోస్టర్లు, సెల్ ఫోన్ వాడకంతో నిత్యజీవితంలో కోల్పోతున్న విషయాలను గురించి వాల్ పేయింటింగ్లు, కొటేషన్లను ఏర్పాటు చేయాలని అన్నారు. అదేవిధంగా మహిళ పోలింగ్ కేంద్రాలలో ప్రత్యేకంగా సెల్ఫీ పాయింట్లను ఏర్పాటు చేయాలని తెలిపారు. ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించడానికి ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పోలింగ్ కేంద్రాలలో దివ్యాంగులు, వృద్ధుల కొరకు కల్పించిన సౌకర్యాలను, ఓటర్ల కొరకు ఉచిత రవాణా సౌకర్యాలను గురించి తెలియజేయాలని, ప్రతి పోలింగ్ కేంద్రంలో ఉచిత రవాణా సౌకర్యాలను గురించి తెలియజేయాలని, ప్రతి పోలింగ్ కేంద్రంలో ఖచ్చితంగా మంచినీరు, ఫర్నిచర్, విద్యుత్ లైట్లు ఉండేలా చూడాలని, ఎన్నికల నియావళి ఉల్లంఘన జరగకుండా చూడాలని, ఓటర్లను ఆకర్షించేలా కార్యక్రమాలను నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ శ్రీలత, ఇంచార్జి సీఈఓ పవన్ కుమార్, ఎంపీడీఓలు తదితరులు పాల్గొన్నారు.

## అప్రమత్తంగా ఈవిఎం కమీషనింగ్ ప్రక్రియ పూర్తి చేయాలి

**- కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికల కోసం ఈవిఎం యంత్రాల కమీషనింగ్ ప్రక్రియను అధికారులు అప్రమత్తంగా పూర్తి చేయాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఈవిఎం యంత్రాల కమిషనింగ్ ప్రక్రియను కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి రిటర్నింగ్ అధికారి సిహెచ్.మధుమోహన్, తహశీల్దార్ రాజ్కుమార్, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

## ఎవిఇఎస్ పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన ఆర్ఓ

**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం నియోజక వర్గ పరిధిలో రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎవిఇఎస్ పోలింగ్ కేంద్రాన్ని రామగుండం రిటర్నింగ్ అధికారి అరుణశ్రీ సందర్శించారు. అనంతరం పోస్టల్ బ్యాలెట్ ఫారం 12 డి దరఖాస్తు చేసుకున్న 22 మంది ఎవిఇఎస్ ఉద్యోగులకు గాను, నవంబర్ 24 శుక్రవారం మొదటి రోజు 7 మంది ఉద్యోగులు తమ ఓటును వినియోగించుకున్నారని, మిగిలిన 15 మంది ఉద్యోగులు నవంబర్ 25, 26 చివరి తేదీలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఒక ప్రకటనలో తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ ఫారం 12 దరఖాస్తు చేసుకున్న ఉద్యోగులకు నవంబర్ 25, 26 తేదీలలో ఎన్టీపీసీ టిటిఎస్ ఈడిసి ఆడిటోరియం హాల్లో ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

